RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

PUBLISHED FROM VISAKHAPATNAM

₹ : 5

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER

Call : 9346960601
9866113513

సంపుటి : 11 సంచిక : 16 2017 ఏప్రిల్ 1-15 పేజీలు : 8 + 2

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో 11 వ. సంవత్సరం

CHRISTAVANAADU, P B NO. : 2, ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. WhatsApp : 8333012184
www.christavanaadu.weebly.com / www.christavanaadu.com / www.facebook.com / christavanaadu
christavanaadu@gmail.com / mail@christavanaadu.com / info@christavanaadu.com / christavanaadu1@yahoo.co.in


Living Word Theological College

Admissions are in progress

Contact for more information and for prospectus at office :
# 101, YMCA Complex, S.D. Road Sec'bad - 3. T.S.
040-27804433



Director : Dr.Dhana Raju Kota




ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది. వారు మానవులు 'కల్పించిన పద్ధతులు' దైవోపదేశములని 'బోధించుచు' నన్ను 'వ్యర్థముగా' ఆరాధించుదురు. ★

(భవిష్యత్ ఎరిగిన దేవుని మాట ఇప్పుడు అనేకులు నెరవేరుస్తున్నారు. మీరట్టి కోవకు చెందకూడదు).

దేవుడు 'నిత్యారాధకుడు'. ఇది గమనించకే అనేకులు తమకిష్టమైన రోజు ఆరాధిస్తున్నారు. అలానే ఆరాధించుటకు పురిగొల్పుతున్నారు. మరికొందరు 40 దినాలు, రకరకాల దుస్తులు ధరిస్తూ ఆరాధిస్తుండుటా చూస్తున్నాం. అందును బట్టి నూతనంగా



అనుభూతులవల్ల పొందలేని ఆనందం ఐశ్వర్యంవల్ల పొందుతామా!

-డా.గరికపాటి



ఆధ్యాత్మికంగా క్రైస్తవంలో అరాచకం పెరుగుతోంది.. నిరక్షరాస్యతా కనబడుతోంది.

- డా.నిరీక్షణ కె. కంచర్ల, హైద్రాబాద్



కడుపుకు మించిన భోజనం, అర్హతకు మించిన ఆశ, అవసరానికి మించిన డబ్బు అరగదు.

- నాని 'పైసా' చిత్రంలో

## అభివృద్ధిలో.. ఉభయ రాష్ట్రాలు !





ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నాయన్నది నిఖార్సైన నిజం. శాసన సభ చర్చల్లో మాత్రం ఇప్పటి వరకు తెలుగువారు చూడని విధానంలో తెలంగాణ సంయమనంతో చర్చలు జరుపుకుంటోంది. అందుకు భిన్నంగా ఉంది ఆంధ్రప్రదేశ్ శాసన సభ. ముఖ్యమంత్రి, మంత్రులు మాట్లాడినప్పుడూ గోలే, ప్రతి పక్షనాయకుడు మాట్లాడుతున్నా గోలే! ఇంత గందరగోళంగా సభ జరగడం ఇంతముందెన్నడూ చూడలేదంటున్నారు విమర్శకులు. మూడేళ్లు ముగుస్తున్నా.. సఫలీకృత చర్చలు జరిగిన దాఖలాలు బహుతక్కువున్న శాసనసభ ఇది అన్న సాక్ష్యం పొందుట ఆంధ్ర వారికే చెల్లింది. దీన్ని చూపుతూ తెలంగాణవారు మాట్లాడటం వింటున్నాం. ఇక నుంచైనా సజావుగా సభ జరగాలని, హుందాతనంతో కనబడే సభ్యుల ధోరణి ఇతరులకు మాదిరికావాలని ఆంధ్రప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఆ కోరిక తీరేట్లు సభలు జరగాలని తద్వారా ఆంధ్ర ప్రజలకు మేలు జరిగేట్లు ప్రార్థించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. ప్రార్థిద్దాం అంటున్నారు పలువురు క్రైస్తవులు.

ఫ్లాష్.. ఫ్లాష్!

## విశాఖ ఆంధ్రాబాప్టిస్ట్ చర్చ్ గుడ్ ఫ్రైడే ఆరాధన



ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్ ఛైర్మన్ బిషప్ కె.సుందర్ సింగ్, సంఘ పెద్దలు, విశ్వాసులు గుడ్ ఫ్రైడే ఆరాధనను జరుపుకున్నారు. కార్యక్రమంలో సుమారు 2వేలకు పైగా డ్రింక్స్‌ను సంఘం పంపిణీ చేసింది. 87 ఏండ్ల వయసులోనూ అలుపెరుగక సంఘం ద్వారాను, సొంతంగాను ఛైర్మన్ చేస్తున్న సేవలనుబట్టి సంఘ పెద్దలు, విశ్వాసులు ఆయన్నెంతో గౌరవిస్తుంటారు.



రెవ.డా. బిషప్ కె.సుందర్ సింగ్

## సంచలనాత్మక నిర్ణయాలతో.. దూసుకెళ్తున్న వాల్తేర్ సెమెట్రీ (సమాధుల దొడ్డి) బోర్డ్!

వాల్తేర్ సెమెట్రీబోర్డ్ నూతన నిర్ణయాలతో, సంచలనాత్మకంగా ముందుకు దూసుకెళ్తున్న విధానం విశాఖ క్రైస్తవులను ఆశ్చర్యపరుస్తోంది. దశాబ్దాలుగా సెమెట్రీ బాగోగులు పట్టించుకోని కార్యవర్గాల్ని విశాఖ క్రైస్తవులు చూసారు.. విసిగి వేసారిపోయారు. మరెందరో బాధతో.. భారంగా ప్రార్థించేవారు మంచి కార్యవర్గం రావాలని. అందరి కోరికా తీర్చేట్లు గత కొద్ది సంవత్సరాల క్రితం అనూహ్యపరిణామాల మధ్య బాధ్యతలు చేపట్టిన ప్రస్తుత పాలక వర్గం ఆ బాధలకు చెక్ పెట్టడమేగాక ఆ యా ప్రార్థనలకు ఫలితంగా నూతన నిర్ణయాలతో సమాధులదొడ్డి ని ఓ ఉద్యానవనంలా తీర్చిదిద్దారు. అంతేగాక బోర్డువారు నిత్యనూతన ఆలోచనలతో సంచలనాలు సృష్టిస్తున్న విధానం నేడు విశాఖ క్రైస్తవులు చూడగలుగుతున్నారు.

మిగతా 8లో

ఈస్టర్ శుభాకాంక్షలు



బిషప్ పి.పీటర్ దంపతులు, మన్నా చర్చ్, గాజువాక, విశాఖ.
వైస్ ప్రెసిడెంట్ : మన్నా మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్

ఆయన ఇక్కడ లేడు, ఆయన లేచియున్నాడు - లూకా 24:6

గ్రేటర్ విశాఖ ఐక్య పునరుత్థాన వేడుకలు

Local Churches of Visakhapatnam Present
UNITED EASTER CELEBRATIONS
R.K. BEACH VOLLEYBALL GROUNDS, VISAKHAPATNAM

2017 ఏప్రిల్ 16 (ఆదివారం) సా॥ 5:30 గం॥లకు

ఆర్.కె. బీచ్ వాలీబాల్ గ్రౌండ్స్ విశాఖపట్నం



ప్రసంగికులు
రెవ. కె. ఎడ్వర్డ్ విలియమ్స్
నిరీక్షణ టి.వి. స్పీకర్, బెంగుళూరు

వివరములకు :
కల్వరి బాప్టిస్టు చర్చి,
విశాఖపట్నం, ఫోన్ : 2502806

ప్రత్యేక ఆకర్షణ
పునరుత్థాన సందేశం
పునరుత్థాన దృశ్యరూప నాటిక
కొరియోగ్రఫీ / స్కిట్స్
మృదుమధుర సంగీతం

ఫ్లాష్.. ఫ్లాష్!

## గుడ్ ఫ్రైడే




● 'గుడ్ ఫ్రైడే' - నాడు యేసు సిలువలో పలికిన ఏడు మాటలే మళ్లీ వినడానికి అనేకులు సంఘాలకెళ్లారు!

● యేసుక్రీస్తు గురించి సువార్త ప్రకటించుటకు సమాజంలోకి వెళ్లారు పాస్టర్ శివశంకర్ లాజరస్ మరియు సీయోను సంఘస్తులు.

2 క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
1-15 ఏప్రిల్ 2017

# అప్పగించిన పనిని అశ్రద్ధగా చేస్తే...


రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైదరాబాద్

ఎంతగానో ప్రార్థించగా, ఎదురుచూడగా దేవుడు వృద్ధాప్యంలో అబ్రాహాముకు ఇస్సాకును వంశాంకురంగా అనుగ్రహించాడు. అల్లారుముద్దుగా పెంచుకున్న అతని ఒక్కగానొక్క కుమారున్ని బలివ్వమంటూ తిరిగి దేవుడు ఆజ్ఞాపిస్తే, అబ్రహాము ఎంతటి విశ్వాసి అయినా ఒక మానవుడిగా తన దు:ఖాన్ని దిగమింగుకుని కుమారుని తీసుకొని దేవుని ఆజ్ఞ మేరకు బలిస్థలమైన మోరియా పర్వతానికి చేరుకున్నాడు. అక్కడ ఒక బలిపీఠాన్ని కట్టాడు. ఆ బలిపీఠంపైన తన కుమారుని దహనబలికోసం కట్టెల్ని అబ్రహాము 'చక్కగా పేర్చాడని' బైబిల్ చెబుతుంది (ఆది 22:9). ఇది నిజంగా హృదయాలను ద్రవింపచేసే సన్నివేశం. కడు వృద్ధాప్యంలో పుట్టిన ఏకైక కుమారున్ని చేతులారా బలివ్వవలసిన అత్యంత విషాదకరమైన నేపథ్యంలో, వణికే చేతులతో, బహుశా ధారగా కారుతున్న అశ్రు నయనాలతో; మూగవోయిన గొంతుకతో, కృంగిపోయిన హృదయంతో కూడా అబ్రహాము కట్టెలు 'చక్కగా' పేర్చగలిగాడంటే ఆయన విశ్వాసం నిజంగా అసమానమైనది. అందుకే ఆయన విశ్వాసులకు జనకుడయ్యాడు. దేవుడు కూడా ఆయన విశ్వాసాన్ని ఘనపర్చి, ఇస్సాకును బలివ్వబోతుండగా సకాలంలో నివారించి అతన్ని తిరిగి తండ్రికి అప్పగించాడు.

పుట్టెడు దు:ఖంలో కూడా దేవుని కార్యాన్ని ఘనంగా, క్రమంగా చేయాలన్న అబ్రహాము తపన మనందరికీ పాఠం, ఆదర్శం కావాలి. దేవుని కోసం ఎంత గొప్ప కార్యాలు చేస్తున్నామన్నది ఏమాత్రం ముఖ్యం కాదు. ఆయన మనకు అప్పగించిన చిన్నపనైనా ఎంత చక్కగా చేస్తున్నామన్నదే దేవుడు పరిశీలించే విషయం.

ఎంతో గొప్ప దైవజనులుగా పిలువబడే చాలామంది వ్యక్తిగత జీవితాలు, కుటుంబ జీవితాలు ఆనందం లోపించి 'పేరు గొప్ప - ఊరు దిబ్బ' చందంగా ఉండటం మనం తరచుగా చూసే విషయం. అందుకు కారణం దేవుని కార్యాలను వారు అశ్రద్ధగా చేసిన శాప ఫలితమే! (యిర్మియా 48:10)

దేవుని పనులు చేయకున్నా పరవాలేదు. కాని, వాటిని అశ్రద్ధగా చేస్తే మాత్రం దేవుడు క్షమించడు. వ్యక్తిగత స్వార్థం కోసం, రహస్య అజెండాలతో పరిచర్యలు చేసేవారు వెంటనే జాగ్రత్తపడితే మంచిది. సాధు స్వభావం, దేవుని ఆజ్ఞలు, పనుల పట్ల అసమాన విధేయత, నిబద్ధత, దేవుని పిల్లల పట్ల తిరుగులేని ప్రేమ ఇవి అసలైన దైవసేవకుని లక్షణాలు. వాటిన్నింటినీ మించి వ్యక్తిగత జీవితంలో వారికి పరిశుద్ధత ఉండాలి. ఈ లక్షణాలు లేనివారిని దేవుని పిల్లలు వెంటనే గుర్తుపట్టగలిగిన వివేచనను కలిగి ఉండాలి. వాళ్ళు కాపరులు కాదు, తోడేళ్ళు అని ప్రభువు హెచ్చరించాడు. దుర్మార్గత నిండిన లోకంలో దేవుడు తన ప్రేమను చాటడానికి సేవకులను నియమించి పురికొల్పితే, వాళ్ళే దుర్మార్గానికి మారుపేరుగా మారితే అంతకన్నా విచారకరమైన విషయం మరొకటి ఉంటుందా? తన అబద్దాల సామ్రాజ్యాన్ని అందంగా చూపించడానికి సాతాను శతవిధాలా ప్రయత్నిస్తాడు. అదే అతని వ్యూహం కూడా. అయితే అబ్రహామే మనకు ఆదర్శం. దేవుని రాజ్య నిర్మాణ కార్యంలో మనం పెట్టగలిగింది ఒకే ఒక ఇటుక అయినా అబ్రహాము సంతానంగా దాన్ని నిబద్ధతతో, క్రమశిక్షణతో, ప్రార్థనతో పెడదాం. దేవుడు కోరేదీ అదే!



ప్రజా సేవలో... రావెలకు విరామం!
ప్రభు సేవలో... ముందుకెళ్లేందుకో అవకాశం!!
'క్రైస్తవనాడు' పేపర్ ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు ప్రత్యేక వ్యాసం మే నెలలో

## క్రైస్తవులు యెరూషలేము యాత్రలు చేయుట ఆవశ్యకమా! అక్కడి చెక్క, కర్ర, మట్టి లేక నూనెలో ఏమైనా మహత్యమున్నదా?


శ్రీమతి రేచల్ ఆలీస్ ఫిల్‌బర్ట్
సంగారెడ్డి, తెలంగాణ.

ఇశ్రాయేలు, యెరూ షలేము తదితర బైబిల్లో ఉన్నటువంటి ప్రాంతాల యాత్రలకు అనేకమంది క్రైస్తవులు వెళ్లడం ఈ దినాలలో మనం చూస్తున్నాం. బైబిల్ అధ్యయనంలో భాగంగా బైబిల్ నందు ప్రస్తావించబడిన స్థలాలు, యేసుక్రీస్తు ఈ లోకంలో జన్మించిన స్థలం, ప్రయాణించిన మార్గం మొదలైనవి వినడానికి ఆసక్తికరంగా ఉంటాయి. ప్రతి క్రైస్తవుడు కూడా ఇవి చూడాలని ఆశించడంలో తప్పులేదు. అయితే ఒక తీర్థయాత్రగా, తప్పక చేయవలసిన ఒక క్రమంగా ఈ ప్రయాణం చేయడం మూలంగా మన రక్షణ, లేక దేవునితో మనకున్న సంబంధంలో ఏదో ప్రత్యేకత లేక పుణ్యం కలుగుతుంది అనుకోవటమే పొరపాటు. ఎఫెస్సి 2:8-9 నందు "మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగింది కాదు దేవుని వరమే అది క్రియల వలన కలిగింది కాదు కనుక ఎవడును అతిశయింప వీలులేదు" అని చదువుచున్నాము. అనగా మన రక్షణ క్రీస్తు యొక్క సిలువ మరణము ద్వారా కలిగినదే తప్ప మనం యెరూషలేము యాత్రలు చేయడం వలన కాదు. అపొస్తలుడైన పౌలు తీతుకు వ్రాసిన పత్రిక 3:5 ప్రకారము మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక, తన (యేసు) కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను.

బైబిల్‌నందు క్రియల మూలముగా రక్షణ కలుగదని రోమా 3:20 - 22 గలతి 2:16 లో కూడా చదువుచున్నాము. దైవ వాక్యానికి భిన్నంగా ఈ యాత్రలు తప్పక చేసి తీరవలసిన ఒక ప్రక్రియగా ఎవరైనా బోధిస్తే అది ముమ్మాటికీ తప్పే. అంత మాత్రమే కాకుండా, దుర్బోధకులు కొందరు దీన్నో వ్యాపారంగా ఎంచి తమ వ్యాపార లాభాభివృద్ధికై విశ్వాసులను అప్పులపాలు చేసి యాత్రలు చేయించడం, యొర్దాను నదిలో మళ్ళీ బాప్తిస్మాలు ఇవ్వడం, అక్కడ లభ్యమయ్యే మట్టి, కర్ర, నూనె, నీరు మొదలగునవి ఏదో మహత్తరమైన శక్తి కలిగినట్లు ప్రకటనలు చేసి మరి మోసగించుచున్నారు. అక్కడి మట్టిని ఇక్కడి సమాధిలో వేయడం ద్వారా ఎవరు పరలోకం వెళ్లరు. ఆ నీరు త్రాగినందుకు రోగములు బాగుపడవు. మరి కొందరు ప్రవక్తల మృత శరీరములకు గుడులు నిర్మించి వారి వెంట్రుకలతో శక్తి యున్నట్లు చెప్పుచు న్నారు. అలాంటి వస్తువుల యొక్క ఆరాధన విగ్రహారాధన అని అర్థం చేసుకోవాలి. అదృశ్యుడైన దేవుని ఆరాధించు మనము దృశ్యమైన వాటియందు మహిమ కలదని అనుకొనరాదు. "అమూల్యమైన రక్తము చేత.. ఆ క్రీస్తు రక్తము చేతనే మనము విమోచింపబడియున్నాము", కాని క్షయ వస్తువుల చేత విమోచింపబడలేదని 1 పేతురు 1:18,19 వచనములలో చదువుచున్నాము. మోసపోకుడి, జారులైనను, విగ్రహారాధకులైనను, వ్యభిచారులైనను, ఆడంగి తనము కలవారైనను, పురుష సంయోగులైనను, దొంగలైనను, లోభులైనను, త్రాగుబోతులైనను, దూషకులైనను, దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కారు! అని 1 కొరింథి 6:9 నందు స్పష్టముగా చెప్పబడియున్నది.

1 యోహాను 3:7 & 2 థెస్సలోనీ. 2:4 నందు "ఎవడును మిమ్మును మోసపర్చనీయకుడి" అని హెచ్చరింపబడుచున్నాము. "వ్యర్థమైన మాటల వలన ఎవడును మిమ్మును మోసపర్చనీయకుడి ఇట్టి క్రియల వలన దేవుని ఉగ్రత అవిధేయులైన వారి మీదికి వచ్చును గనుక మీరు అట్టి వారితో పాలివారైయుండకుడి. నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలివారైయుండక వాటిని ఖండించుడి". అని ఎఫెస్సి 5:6-11 వచనముల యందు చెప్పబడియున్నది. కావున ప్రియమైన వారలారా! ప్రభువు తప్ప మనకు రక్షణ మార్గము లేదని, తీర్థయాత్రలలో రక్షణ లేదని, ఇశ్రాయేలు మట్టి, కర్ర, నూనె, నీరు నందు ఏ మహిమలు లేవని స్పష్టముగా తెలుసుకొని, ప్రభువు రాకడ కొకు ఎదురుచూస్తూ, అంతము వరకు విశ్వాస భ్రష్టులు కాకుండా జాగ్రత్తపడుదము.

## నిత్యారాధకుడు

(మొదటి పేజీ తరువాయి)

దేవుని యొద్దకు వచ్చే 'విశ్వాసులు' గలిబిలికి లోనౌతున్నారు. దేవుని ఇలానే ఆరాధించాలంటూ ఎవరికి తోచినట్లు వారు ప్రకటిస్తున్నారు. తమ తమ ఆధిక్యతలను నిలబెట్టుకొనేందుకు తెగ తాపత్రయ పడుటా చూస్తుంటాం. సత్యమని బైబిలు బయల్పరచిన 'వాక్యము' ఏం చెబుతుందో గమనించి ఆచరించు వారే కొదువగానున్నారు. అందెట్టి సందేహము లేదు. **ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరలా చెప్పుదును, ఆనందించుడి.** ★

ఒకడు ఈ సంవత్సరము ప్రభువు సంవత్సరమంటాడు. మరొకడు ఈ దినమే ప్రభువుదంటాడు. ఇంకొకడు 40 రోజుల ఉపవాసములు, ఆరాధనలు అంటాడు. లేకుంటే దేవుని సన్నిధిలో నీవు లేవంటాడు.ఇలా ఒక్కొక్కడు ఒక్కో విధంగా 'వారికి నచ్చేట్లు' విశ్వాసులకు బోధిస్తుంటారు. అట్టివారు 'దేవుని ఇష్టాన్ని' తమ జీవితాల్లో ఎప్పటికి నెరవేర్చలేరని ఘంటాపథంగా చెప్పగలను. ఎందుకంటే వారంతా మూసబోధకులు. మనుష్యులు కల్పించిన ఆచారములను అభ్యసించెడి వారు. క్రైస్తవనాడు పాఠకులు అలా ఉండరాదన్నదే మా కోరిక. అట్టి వారందరూ దుర్బోధకులే సుమా! వారు చెప్పినట్లు ఒక దినమో, ఒక సంవత్సరమో లేక కొన్ని దినాలో దేవుని ఆరాధించాలని వారికెవరు చెప్పారు? మునుపటి తరం మనుష్యులే గదా! బైబిల్లో దేవుడెక్కడా అలా చెప్పలేదు. ఎల్లప్పుడు ఆనందించమన్న వాక్యం పైన మీరు చదివారు. మూసబోధకులు యేసు, మోషేలు 40 దినాలు దేవునితో ఉన్నారుగదా అనొచ్చు. యేసు దేవుని ఆత్మవలన అపవాదితో శోధించబడుటకెళ్లారు.

మరి వీరూ అలాగే వెళ్తున్నారా?

మోషే దేవుని ఆజ్ఞలు తెచ్చేందుకు వెళ్లాడు. మరి వీరేం తెస్తారు? ఆలోచించాలి.

మీ గురించి మీ పిల్లల గురించి ఏడువుడి అని యేసు చెబితే కాదు కాదు మేము నీ గురించే ఏడుస్తామంటూ బయల్దేరజేస్తున్నారు విశ్వాసులను. అట్టి వారిని పొగడేందుకు కొందరు భజన పరులు వారి చెంత ఉంటారు. అట్టి వారెవ్వరికీ బైబిల్లో గల దేవుని ఉద్దేశమేంటో తెల్సుకోవాల్సిన అవసరంలేదు. ఆ అవసరమే వారికుంటే దేవుడు నిత్యమూ ఆరాధింపతగిన వారని విశ్వాసులకు తెలియజేసేవారు. తద్వారా క్రైస్తవులందరూ బైబిలు ద్వారా దేవున్ని దినదినం ఎరుగుతూ నిత్యమూ ఆరాధించేవారే. నిత్యము దేవుని ఆరాధించువారు కొందరేనన్నది ఎవరికి వారే ఆలోచించుకుంటే సుళువుగానే తెలుస్తుంది. దేవుని ఆరాధించు విధానాన్ని ప్రభువైన యేసుక్రీస్తు ఇలా తెలిపారు.. ఆత్మతోను, సత్యము(వాక్యము)తోను దేవుని ఆరాధింపవలెనన్నారు. ఇప్పుడు చెప్పండి, దేవునిని మీ ఆత్మతో ఆరాధించుటకు సమయాన్ని, సందర్భాన్ని నిర్ణయించుకొనే అధికారం మీకెవరిచ్చారు? మీ అవసరాలకైతే సమయం సందర్భాలేకుండా అన్ని తీర్చమని అడుగుట లేదా? ఆలోచించాలి.

మీకో న్యాయం, దేవునికో న్యాయమా? ఆయన మీ అక్కరలు మీ కిష్టమైనప్పుడల్లా విని తీర్చాలా? అలాగే మీ కిష్టమైనట్లే మీకు నచ్చినప్పుడే ఆయనను ఆరాధిస్తారా? అప్పుడు, ఇప్పుడు, ఎల్లప్పుడూ మీ ఇష్టమేనా? మీ విషయంలోనూ మీ ఇష్టమే, దేవుని విషయంలోనూ మీ ఇష్టమేనా! ఇదేం న్యాయం? **(మిగతా వచ్చే సంచికలో)**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# వాక్యంలో దిట్టలు?!

ప్రభు సేవలో మాకు ఎదురైన, అవుతున్నవారెందరో 'వాక్యంలో దిట్టలు'గానే మాకు పరిచయం చేయబడ్డారు.. చేయబడుతున్నారు. తరువాత కాలంలో వారెంతదిట్టలో(?) మాకు అర్ధమవుతుండేది. దశాబ్దాలనుంచి బోధిస్తున్నవారి బోధల్లో ఎన్నో వాక్య వ్యతిరేకాలు! విశ్వాసుల్ని బురిడీ కొట్టించి తమ పబ్బం గడుపుకోడానికి, తమ తప్పుల్ని ఎత్తిచూపిన సంఘస్తుల్ని ఎగతాళి చేయడానికి, భయపెట్టడానికి వారి బోధలు ఉపయోగించుట గమనించేవారం. అదేం చిత్రమోగాని వారి సంఘంలోనున్న మగతావారికి అది అర్ధంకాదు.. చెప్పినా వినిపించుకోరు. విశ్వాసుల్ని అలాంటి కట్టడలో ఉంచుతారో లేక విశ్వాసులే అవేవి తమకనవసరం అన్నచందాన గుడ్డిగా అలాంటివారిని వెంబడిస్తారోనన్నదానికి ఒకోసారి సమాధానం దొరకదు. ధన సంపాదనే ధ్యేయంగా వాక్యం బోధించే ఇండివిడ్యువల్ సంఘనాయకులు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగానే ఉన్నారు. అలాంటి సంఘాల్లోకి వచ్చినప్పట్నుంచీ విశ్వాసులకు ఏదో ఓ సోది చెబుతూ ధనం దండుకోవడానికే అత్యధిక ప్రాముఖ్యతనిచ్చేసేవకులే ఎక్కువ. తద్వారా కోట్లకు పడగలెత్తినవారూ ఉన్నారు. కార్పొరేట్ హంగులతో సంఘాలను నిర్మిస్తున్న అలాంటివారి దగ్గరకు వాక్యం వినడానికి వెళు తున్నామనుట తమకో గొప్పదనాన్ని ఇస్తుందన్న భ్రమలోనున్న విశ్వాసుల సంఖ్య రానురాను పెరుగుట శోచనీయం. అలాంటి విశ్వాసులేమైనా సామాన్యులా అంటే కానేకాదు. అందు ఉన్నత చదువరులు, ఉన్నతోద్యోగులు, బడా కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు, అత్యున్నత స్థాయి ఉద్యోగులు సహితం కనబడుతుంటారు. సంఘాల్లో మిగతావారికి వీరిని చూపెడుతూ తద్వారా మరికొంతమందిని ఆకర్షిస్తూ ఆ యా సేవకులు ధన సంపాదనలో కొత్త పోకడలుపోతున్నారు. అటువంటి సంఘాల్లో బీదలు ఎన్నాళ్లైనా బీదలుగానే ఉంటున్నారు. యవ్వనస్తుల పరిస్థితీ అలానే ఉంటుంది. కాని, వాళ్లని తమతోబాటు సేవలో వాడుకుంటున్నామంటూ మోసకరమైన మాటలు వారితో చెబుతూ వీరి పుస్తకాలు, క్యాసెట్లు తదితర వస్తువుల్ని అమ్ముకోడానికి స్టాల్‌బాయ్స్‌ల్లా మాత్రం ఉచితంగా వాడేసుకుంటున్నవారెందరో! అటువంటి సంఘాల్లో ఆలోచనాపరులు ఉండకపోరు. అయినా, వారు కూడా పట్టించుకోరు సరికదా సేవకులు ఎంతగా విలాసాలు వెలగబెడుతున్నా గమనించుకోరు. ఇంకా ఎంతో చెప్పాల్సి ఉన్నా 'ఆత్మలను వాక్యంలో బలపరుస్తూ దాన్ని విన్నవారందరూ లోకాన ఘనులవ్వాలని కోరుకున్న యేసులాంటి మనస్సు నేడెందరి సేవకులకుందన్న ప్రశ్నతో' ముగిస్తున్నా. సంఘాల్లో గొప్పవారిగా చలామణి అవుతున్న విశ్వాసులు ఇకపైనైనా ఆలోచించాలని మరోసారిలా కోరుతున్నా. !

- ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము.. మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



## 'నిధి' అంటే?

గత కొన్నేండ్ల నుండి నిధుల కోసం అన్వేషణలు జరుగుతున్నాయి. మన దేశంలోనైతే గుప్త నిధులు, మొఘలుల నిధులు, శ్రీ కృష్ణదేవరాయులు భద్రపరచిన నిధులను గూర్చి అన్వేషణలు జరుగుతున్నాయనీ వినే ఉంటారు. కొన్ని శతాబ్దాల క్రితం జీవించిన వారు దాచిన నిధుల వెతుకులాటలో శాస్త్రవేత్తలు నిమగ్ధమైపోయారు. కొన్నింటిని వెలికితీసారు. మరికొన్నింటిని అన్వేషిస్తున్నారు. అప్పట్లో నిధులంటే వజ్రాలు, మాణిక్యాలు, బంగారునాణేలు మొదలుగునవి. వీటినే వారు ఆస్తులుగా పరిగణించేవారు. అందుచేతనే జాగ్రత్తగా భద్రపరిచేవారు. నేడైతే భవనాలు, భూములు, ధనం, కార్లు వగైరా ఆస్తులుగా పరిగణిస్తున్నారు. ఈ 'లోకం' కోసం బ్రతికేవారు వీటికోసమే ప్రయాసపడతారు. గాని పరలోకం కోసం బ్రతికేవారు కూడా వీటి విషయమై సతమతమైపోవడం ఎంతవరకు న్యాయం? క్రైస్తవులకు దేవుని జ్ఞాన గ్రంథమైన బైబిలే ఆధారం. 'నిధి' అని దేవుడు దేని గూర్చి అన్నారో చూద్దాం...

**తన 'నిధులలో' నుండి 'గాలిని' ఆయన బయలువెళ్లజేయును.** ★

చూచారా! గాలిని తన 'నిధులలో' నుండి బయలువెళ్లజేస్తున్నారని అర్ధమౌతుంది. భూమ్మీద కాలుష్యం పెరిగిపోతున్నా... ఎప్పటికప్పుడు స్వచ్ఛమైన 'గాలి'ని మనం పీలుస్తున్నామంటే అందుక్కారణం ఆయన నిరంతరం 'గాలి'ని బయలువెళ్ళజేస్తున్నారు. ఎందుకంటే భూమ్మీద జీవి ఉనికికి కారణం గాలేనన్నది తెలుసు. జీవం ఉండాలంటే గాలి తప్పనిసరని చదువుకున్నాం. నీటిని తయారుచేయుటకు కూడా గాలి ప్రధాన భూమిక పోషిస్తుందనీ పాఠ్యాంశాల్లో చదువుకున్నాం.

దీనిబట్టి 'నిధి' అంటే అందరినీ బ్రతికించేది, ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని సంతరించుకొనేదని అర్ధమౌతుంది. తద్వారా లోకానికి శ్రేయస్కరంగా ఉండేదని దేవుడు వ్రాయించిన వాక్యంబట్టి గ్రహించాలి. మరి నేడు 'నిధులు' అని అనుకుంటున్నవాటితో ఇవేవైనా జరుగు తున్నాయా? జరిగితే మంచిదే గాని అత్యధికశాతం జరుగుటలేదనే చెప్పాలి. ఆస్తులకోసం తగాదాలు, హత్యలు, కిడ్నాపులు, రక్తసంబంధికులు కూడా వేరైపోవడం, మోసాలు ఇలా చెప్పుకుంటూ పోతే అంతుండదు. ఈ లోకంలో సంపాదించినవే ఆస్తులనుకుంటే పొరపాటే. ఈ పొరపాటును క్రైస్తవేతరులే గాకుండా క్రైస్తవులు కూడా చేయుటవల్ల అనేకమంది ఆధ్యాత్మికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఆస్తులను కూర్చుకొనుట వలన దేవుడిచ్చే శాంతిని కోల్పొయి, అశాంతి పరులుగా లోకంలో నిర్వీర్యమైపోతున్నారని దేవుని ఎరిగినవారి ఆవేదన. ఆస్తులు ఉండొచ్చు గాని అవి దేవునివలన కలిగినవైయుండాలి. దేవుని ద్వారా కలిగినవైతే అవి పదుగురికి ధారాళంగా వినియోగిస్తారు. అంతేగాని తమసొంత ఆస్తులుగా మలచుకోరు. వారికున్నది అనేకులకు ఉపయోగపడితే దేవుడే మరింత వృద్ధి చేస్తారు. అటువంటి నమ్మకం ఉన్నవారు తప్పనిసరిగా వినియోగిస్తారు. అనేకులకు మాదిరికరంగా ఉంటారు. యేసుక్రీస్తు, ఆయన్ను అనుసరించిన అప్పటి ఆయన శిష్యులు అలానే జీవించారు. వారిని అనుసరించే వారికి మాదిరి ఉంచిపోయారు. ఆ మాదిరిని అనుసరించేవారే 'క్రైస్తవులు'. తద్విరుద్ధంగా బ్రతికే వారందరు క్రైస్తవ ముసుగులోనున్న మోసగాళ్లే! బైబిలునిబట్టి చెప్పాలంటే క్రూరమైన తోడేళ్లు. వీరి జాబితాలో క్రైస్తవులు ఉండరాదనే మా వేదన. అనేకులకు మాదిరిగా ఉండాలన్నదే మా కోరిక కూడా.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# ఈ ప్రసంగీకులకు కావల్సింది డబ్బే! – డా.పి.జోషి



ఈ దినాలలో చాలామంది ప్రసంగీకుల అనుభవాలమీద ఆధార పడుతున్నారు. నా చొక్కా ముట్టుకుంటే, ప్యాంటు ముట్టుకుంటే, చేతి గుడ్డలు ముట్టుకుంటే, ఇంట్లో ప్రసంగీకుని ఫోటో పెట్టుకుంటే అద్భుతాలు జరుగుతాయని ప్రజలు భ్రమిస్తున్నారు. ఆ రీతిగా చేయడానికి ప్రజలను ప్రోత్సహిస్తున్నారు. ఈ కాలపు ప్రసంగీకులు. వారికి కావలసింది డబ్బేగాని ఆత్మల రక్షణ కాదు. స్టేజిమీద ఇటువంటివారు అనేక విషయాలు ప్రవచనారూపకంగా చెప్పడములో కొన్ని జరిగితే జరుగవచ్చు. కొన్ని జరిగినంత మాత్రము చేత అది యధార్థమైన భక్తికాదు. ఇటువంటి మంత్రాలు, తంత్రాలు, అద్భుతాలు ఇవి పాత నిబంధనలో జరిగినాయి. క్రొత్త నిబంధనలో కూడ జరిగినాయి. గారడి సీమోనులాంటివారు చేయలేదా! ఒక మనుష్యుని ఒప్పింపజేయవలసింది పరిశుద్ధాత్మ దేవుడే. మన కన్నులు ఆయనపై నిదానించి చూడాలి అప్పుడు కూడ మన సేవలో అద్భుతాలు చూడవచ్చు. మత్తయి సువార్త 14వ అధ్యాయం 22వ వచనం నుండి మనము చదివితే మనకెన్నో సత్యాలు అర్థమవుతాయి. విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడైన ఆ ప్రభువువైపు చూస్తూ మన జీవన పరుగు పందెములో ఓపికతో పరుగెత్తుదాం.

**(యేసు అనుచరులు పుస్తకంలో డా.పి.జోషి (హైద్రాబాద్) గారు రాసిన సంపాదకియంలో కొంత భాగాన్ని ప్రభువు (వాక్యం) లోమరింత బలపడేందుకు మీకిలా అందించాం -ఎడిటర్.)**

# తాను త్రవ్విన గొయ్యి : డా.పి.బి.మనోహర్ (తెనాలి)

**గుంటను త్రవ్వువాడే దానిలో పడును. రాతిని పొర్లించు వాని మీదకి అది తిరిగి వచ్చును - సామెతలు 26:27**

సమయం రాత్రి 12:30. డాక్టర్ వింటర్స్ ఇంటిలోని ఫోన్ గణగణా మ్రోగింది. వింటర్స్ ఫోన్ ఎత్తి "హలో" అన్నాడు. 'డాక్టర్ గారూ! నిద్ర లేపినందుకు క్షమించండి. ఒక అబ్బాయికి యాక్సిడంట్ అయినందు వలన మన ఆసుపత్రికి తీసుకొని వచ్చారు. మీరు వచ్చి ఆపరేషన్ చేయాలి' అని నర్స్ కంగారుగా చెప్పింది. డ్రైవర్ వచ్చే వరకకు వేచి ఉంటే ఆలస్యమౌతుందని వింటర్స్ గారే కారు బయటకు తీసారు.



చికాగోలోని డౌన్ టౌన్ వీధుల గుండా ఆయన కారు పరుగెత్తింది. త్వరగా ఆసుపత్రికి వెళ్లాలంటే దగ్గర దారిలో వెళ్లాలి కాని అది కొంచెము రిస్క్‌తో కూడిన పని. ఆ దారిలో త్రాగుబోతులు ఉంటారు. దోపిడీ దొంగలు ఉంటారు. అయినా వింటర్స్ ఆ దారిలోనే వెళ్లాడు. దారిలో ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కారు ఆపాడు. నల్లని కోటు వేసుకొని ఫెల్ట్‌హేట్ పెట్టుకొన్న ఒకవ్యక్తి అకస్మాత్తుగా కారు డోర్ తెరచి వింటర్స్‌ను బయటకు లాగి క్రింద పడవేసి కారులోనికి ఎక్కి వేగంగా వెళ్లిపోయాడు. ఈ కారు దొంగ సరిగ్గా ఇప్పుడే కారు ఎత్తుకొని వెళ్లాలా? అనుకొంటూ వింటర్స్ గారు లేచి టెలిఫోన్ బూత్ వద్దకు నడిచి వెళ్లి (సెల్‌ఫోన్స్ లేని రోజుల్లో ఈ సంఘటన జరిగింది) ట్యాక్సీని రమ్మని చెప్పి, పోలీసులకు ఫోన్ చేసి తన కారు నెంబర్ చెప్పి ఎవరో బలవంతముగా తీసుకొని పోయారని చెప్పాడు. డాక్టర్ గారు గంట ఆలస్యంగా ఆసుపత్రికి చేరుకున్నారు.

ట్యాక్సీ దిగుతూ తన కారు గేటువద్దే ఉండుట గమనించి "భేష్ మన పోలీసులు బ్రహ్మాండముగా పనిచేస్తున్నారు. నా కారును అప్పుడే వెదకి పట్టుకొని ఆసుపత్రిముందు పెట్టారు" అనుకున్నాడు. ఆసుపత్రిలోనికి వెళ్లగానే హెడ్ నర్స్ 'సారీ డాక్టర్! మీరు లేటుగా వచ్చారు. ఆ అబ్బాయి అరగంట క్రితమే చనిపోయాడు' అన్నది. వింటర్స్ గారు దీర్ఘంగా నిట్టూర్చారు. నర్స్ 'ఆ పిల్లవాడి తండ్రి చాలా ఏడుస్తున్నాడు' అని అతడిని చూపింది. అతడు కుర్చీలో కూర్చుని తలను రెండు చేతుల మధ్య ఉంచుకొని రోదిస్తున్నాడు. అతన్ని చూడగానే వింటర్స్‌గారు ఆశ్చర్యపోయారు. అతడు నల్లకోటు వేసుకొని, ఫెల్ట్‌హేట్ పెట్టుకొని ఉన్నాడు. తన కారు దొంగిలించింది అతడే అని వింటర్స్‌గారు గుర్తించారు. కొడుకు ఆసుపత్రిలో ఉన్నాడని త్వరగా చేరుకోవాలనే ఉద్దేశ్యంతో అతడు తన కారు దొంగిలించాడని గ్రహించాడు. కాని తన కుమారుడిని బ్రతికించుకోవాలనే ఆదుర్దాతో కుమారునికి వైద్యం చేసే డాక్టర్ కారునే దొంగిలించి తన కుమారుని మరణమునకు కారణమయ్యాడు.

వాడు గుంట త్రవ్వి దానిని లోతు చేసి యున్నాడు
తాను త్రవ్విన గుంటలో తానే పడిపోయెను
– కీర్తనలు 7:15.

# చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రీచర్స్ మీటింగ్



మాట్లాడుతున్న కాలేజీ డైరెక్టర్ సామ్యూల్ రాజు

గాజువాక, విశాఖపట్నం : స్థానిక సమతానగర్ లో చర్చ్ ఆఫ్ క్రైస్ట్‌కు సంబంధించిన విశాఖ వేలీ బైబిల్ కాలేజీ అధ్యాపకులు ఎస్.ఆర్.కవిత తమ శ్రీమతి సరోజిని ని గుర్తుచేసుకొంటూ జ్ఞాపకార్థ కూడికను ఏర్పాటు చేసారు. దానికి అధ్యక్షులుగా కాలేజీ డైరెక్టర్ సామ్యూల్ రాజు వ్యవహరించారు. వేదికనలంకరించిన వారిలో జాన్‌డీన్, చంద్రశేఖర్, రామరాజు తదితరులున్నారు. జ్ఞాపకార్థ కూడికలో ప్రీచర్స్ మీటింగ్ కలిపి జరుపుకున్నారు చర్చ్ ఆఫ్ క్రైస్ట్ వారు.



బ్రదర్ ఎస్.ఆర్.కవిత



# రన్ ఫర్ జీసస్?!

తెలుగు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమంపై అనేక వివాదాలు మరియు విమర్శలు చెలరేగుతున్నాయి. దీనిపై బ్రదర్ వైకెయార్ ఓ పూర్తి వివరణ ఇస్తే బాగుంటుందని, సమాజానికి మేలు జరుగుతుందని ఎందరో భావిస్తున్నారని తెలుస్తోంది. మాకందిన వివరాలనుబట్టి క్రైస్తవ్యంలో జరుగుతున్న ఇటువంటి మరనేక కార్యక్రమాలను గురించి మే నెల 'క్రైస్తవనాడు' పేపరునుంచి వరుసగా ఆ యా పేర్లతో వివరించనున్నాం. ముందుగా 'రన్ ఫర్ జీసస్' గురించి వివరిస్తాం. వాటినిబట్టి పాఠకులకు వాక్యానుసారులెవరో, వాక్య విరోధులెవరోనన్నది సులువుగానే తెలిసిపోతుందన్నది మా నమ్మకం

# పునరుత్థానుడైన క్రీస్తు దర్శనము



బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

| క్రమ సంఖ్య | బైబిలు రిఫరెన్సు | ఎవరికి దర్శనము |
|---|---|---|
| 1. | మత్తయి 28:9,10 | స్త్రీలకు |
| 2. | మత్తయి 28:-16-20 | పదకొండుమంది శిష్యులకు |
| 3. | మార్కు 16:12,13 & లూకా 24:13-31 | ఎమ్మాయి గ్రామమునకు వెళ్లుచున్న శిష్యులకు |
| 4. | లూకా 24:36-49 & యోహాను 20:19-23 | అపొస్తలులకు |
| 5. | యోహాను 20: 11-18 | మగ్దలేనె మరియకు |
| 6. | యోహాను 20:24-29 | తోమా మరియు ఇద్దరు శిష్యులకు |
| 7. | యోహాను 21:1-14 | ఏడుగురు అపొస్తలురకు |
| 8. | అపొ.కా.1:6-9 | శిష్యులకు |
| 9. | 1కొరింథీ 15:5 | పేతురునకు |
| 10. | 1కొరింథీ 15:6 | ఐదువందలకు పైగా సహోదరులకు |
| 11. | 1కొరింథీ 15:7 | యాకోబునకు |
| 12. | 1కొరింథీ 15:8 | పౌలునకు |

# మృతుడైన గాని యుగయుగములు సజీవుడు

**ఎవ్వరీ జగతిని - సమాధిగెల్చి తిరిగి లేచిన - మహిమాన్విత పరిశుద్ధ ప్రభువు?**
**ఎవ్వరీ అవనీతలమున - మృత్యువునోడించిన - జయశాలి?**
**ఎవ్వరీ - మహిమా ప్రభావ మహాత్య పరాక్రమ తేజో స్వరూపుడు?**
**ఇమ్మహిని - ప్రకాశమానమయిన దేవదూతలు - సమాధిరాయిని దొరలించుటయా?!**
**ఎవ్వరీ భువిని పునరుత్థానుడై, శిశ్యులకగపడి - పరిశుద్ధ ఆత్మను ప్రసాదించిన అక్షయుడు?**
**పుడమి భక్తులు చూచుచుండగనే - ఆకాశమార్గమున మేఘము తనను కొనిపోయిన పుణ్యమూర్తి?**
**అతడే -**
**దేవుని మహిమయొక్క తేజస్సును**
**దేవుని తత్వము యొక్క మూర్తిమంతమునైన**
**దేవుని అద్వితీయ కొమరుడేసు.**
**జగదుత్పత్తికి ముందే ఉన్నవాడు**
**ప్రపంచములను నిర్మించినవాడు**
**మరణముయొక్కము పాతాళము యొక్కయు**
**తాళపుచెవి ఆయన స్వాధీనమందున్నవి.**
**మరణము ఆయనను బంధించి యుంచుట అసాధ్యము.**
**ఆయనే జీవాధిపతియైన క్రీస్తు.**
**మృతుడైనగాని యుగయుగములు సజీవుడు.**
**రాజాధిరాజై మేఘారూఢుడై ఆకశాన దూత లార్భటింపగా**
**మరల తిరిగి వచ్చువరకు - అతనినమ్మి జీవము కోరుకుందాము**
**సజీవ సాక్షులమై - పునరుత్థాన వార్తానమును.**
**జనావళికి తెలియజేద్దాం - హల్లెలూయ - హల్లెలూయ - హల్లెలూయ.**
**ఈస్టర్ శుభాకాంక్షలతో....**



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

1-15 ఏప్రిల్ 2017
క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


# యేసుక్రీస్తు సిలువ సందేశ మర్మం

**మర్మమేంటో తెలుసుకోవాలనుందా? అయితే ఇది చదవండి !**


బిషప్.ఎం.ఎ.పాల్

మనము యేసు, సిలువ సందేశం యొక్క ప్రాముఖ్యత గుర్తించడం చాలా అవసరం. ఈ సందేశాన్ని క్రైస్తవ సంఘంలో విశ్వాసులుగా పిలువబడిన వారిలో అనేకమంది పలుమార్లు వింటూ...న్నారు, ధ్యానిస్తున్నారు. అయినప్పటికీ క్రీస్తు మరణ పున:రుత్థానముల యొక్క ఐక్యతను అనుభవించలేని స్థితిలో ఉన్నారు. సిలువపై క్రీస్తు పలికిన మాటలు అనేకమంది వింటూ ఉంటారు. మరి కొందరు వాటిని పలుకుతూ ఉంటారు. కాని, వారి వ్యక్తిగత జీవితాలలో వాటిని అన్వయించుకోని స్థితిలో ఉన్నారు. రోమీయులకు వ్రాసిన పత్రిక 6వ అధ్యాయములో క్రీస్తు మరణ పున:రుత్థానములోని విశ్వాసి యొక్క ఐక్యతను గూర్చిన అద్భుతమైన సూత్రంను పౌలు ప్రత్యక్షపరుస్తున్నాడు. కాని, 7వ అధ్యాయములో పౌలు 'అయ్యో నేనెంత దౌర్భాగ్యుడను, ఇట్టి మరణమునకులోనగు శరీరము నుండి నన్నెవడు విడిపించును?' అని మొరపెడుతన్నాడు. ఇది పౌలు యొక్క ఆర్తనాదం. ఎందుకంటే క్రీస్తు మరణ పున:రుత్థానముల యొక్క ఐక్యతను పౌలు ఇంకా అప్పటికి అనుభవించలేదు (రోమా 7:24). గనుక మనము రోమా 6వ అధ్యాయం చదివినప్పుడు మనము నాలుగు ప్రాముఖ్యమైన మాటలు కనుగొనగలము

## ఎరుగుట (తెలుసుకొనుట)

'ఎరుగుట' అనగా సన్నిహిత బాంధవ్యం. 'క్రీస్తుయేసులోకి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోకి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?' (రోమా 6:3)లోని ప్రశ్న ఒక వ్యక్తి వెయ్యిసార్లు చదివినా, ధ్యానించినా దాని యొక్క అనుభవంలోనికి రాని యెడల నిష్ప్రయోజనము. క్రీస్తు మరణ పున:రుత్థానములోని విశ్వాసి యొక్క ఐక్యతను గూర్చి వినినా, చదివినా, ధ్యానించినా ఆ సత్యవాక్కును అనుభవించలేదు. ఈ మాటను గూర్చి మరింతగా రోమా 4,5,6 అధ్యాయములలో చూడగలము.

## ఎంచుకొనుట

'అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తుయేసునందు సజీవులుగాను మిమ్మును మీరే ఎంచుకొనుడి' (రోమా 6:11) అనే సత్యవాక్కును వ్యక్తిగత జీవితంలో అనుభవించుట చాలా ప్రాముఖ్యం. 'ఎంచుకొనుట' అనేది మనం అనుదిన జీవితములో చదువుట, ధ్యానించుట కాకుండా అనుభవం అయ్యుండాలి.

## అప్పగించుకొనుట

'మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి, అయితే మృతులలోనుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి, మీ అవయవములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుడి' (రోమా 6:13). ఒకవేళ మన అవయ వములను దుర్నీ తికి సాధనములుగా అప్పగిం చుకొనిన యెడల అది నిత్య మరణానికి దారి తీస్తుంది. గనుక మన యొక్క అవయవములను నీతికి సాధనములుగా దేవునికి అప్పగించుకొనిన యెడల అది నిత్యజీవానికి దారి తీస్తుంది.

## విధేయులగుట

'లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో, అది చావు నిమిత్తముగా పాపమునకే గాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా?' (రోమా 6:16). సాధారణముగా విధేయత ఆశీర్వాదానికి కారణమవుతుంది. మొదటి ఆదాము యొక్క అవిధేయత కారణంగా పాపము సమస్త మానవాళిని ఏలుతూ వస్తుంది. ఆనాటి నుండి కూడా పాపస్వభావం మానవాళిపై అజమాయిషీ చెలాయిస్తుంది. దేవుని ఆత్మద్వారా మొదటి ఆదాము జీవించు ప్రాణియైయున్నాడు. కానీ కడపటి ఆదాము దేవుని ఆత్మ అనుసంధానం ద్వారా జీవింపచేయు ఆత్మయైయున్నాడు. ఆ కడపటి ఆదామే క్రీస్తు (అభిషిక్తుడు). ఈయన యొక్క విధేయత ద్వారా నిత్యజీవము లభించింది.

రోమా 7వ అధ్యాయము, మరికొన్ని లోతైన సత్యాలను బయలుపరుస్తుంది. పాపము యొక్క బలం, దాని ప్రభావము మానవ జాతిని ఎంతగా వినాశనము చేయగలదో తెలియజేస్తుంది. ధర్మశాస్త్రము మానవుని యొక్క అంతరంగములో దాగియున్న పాపాన్ని బట్టబయలు చేస్తుంది. గనుక మానవునికి, ధర్మశాస్త్రానికి ఉండే బాంధవ్యాన్ని మరణము వేరు చేస్తుంది. మరణించినవాడు పాపవిముక్తుడు. అటువలెనే పాపము విషయములో మరణించి పున:రుత్థానుడైన క్రీస్తుతో ఐక్యమవుట ద్వారా నిత్యజీవానికి వారసుడయ్యాడు. ధర్మశాస్త్రోపదేశకుడైన పౌలు, ధర్మశాస్త్రము విషయములో అనింద్యుడుగా జీవించినప్పటికీ, తన యొక్క దౌర్భాల్యము, దౌర్భాగ్యతనురోమా 7:24 తెలుపుతుంది. మరియొక విధముగా ధర్మశాస్త్రము తన జీవితాన్ని ప్రప్రథమముగా ఏలుచున్న అనుభవం కలిగి, యేసు యొక్క మరణము ద్వారా తాను ధర్మశాస్త్రమునుండి విడుదల పొందాడు. ఒక విధముగా ధర్మశాస్త్రము తనకి మొదటి భర్తగా తన జీవితాన్ని ఏలునప్పటికీ, యేసు యొక్క జనన, మరణ, పున:రుత్థానము ద్వారా ధర్మశాస్త్రమునుండి విడుదల పొందాడు. మొదటి భర్త మరణము తరువాత క్రీస్తులో తన యొక్క ఐక్యతతో తన అందు మూలముగా రోమా 8వ అధ్యాయములో ఒక విజయవంతమైన సందేశాన్ని అనుభవపూర్వకంగా వ్యక్తపరుస్తు న్నాడు. 'క్రీస్తు యేసు నందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు'. 'కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి, రెండవ భర్త యొక్క ఏలుబడికి తనను తాను అప్పగించుకొన్నాడు. పాతవి గతించెను, ఇదిగో సమస్తమును కొత్తవాయెను' (2 కొరింథీ 5:17) క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము పాపమరణముల నుండి ఏలాగు విడిపించ గలదో అనేది ఒక అనుభవసాక్ష్యమై యుండాలి. గనుక శుభ శుక్రవారము మరియు క్రీస్తు పున:రుత్థాన దినమును మనము పైన విశదపరచిన సత్యములను గ్రహించకుండా ఎంతకాలము మనము ఆచరించినా నిష్ప్రయోజనము.

నన్ను బలపరచువానిబట్టియే నేను సమస్తమును చేయగలను (ఫిలిప్పి 4:13.)

క్రీస్తు మరణము మరియు క్రీస్తు పున:రుత్థానములే పౌలు యొక్క అంతిమ విజయ సందేశం.

నేను క్రీస్తుతో కూడ సిలువవేయబడి యున్నాను, ఇకను జీవించువాడను నేను కాను క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవనము, నన్ను ప్రేమించి నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసము వలన జీవించుచున్నాను. ( గలతీ 2:20)

సిలువలో యేసు – నాకు బదులుగా మరణించుట ద్వారా నాకు పాపక్షమాపణ. పునరుత్థానుడైన క్రీస్తు – నాకు బదులుగా జీవించుట ద్వారా విజయవంతమైన జీవితం అని మనం భావించాలి.

...ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో సంయుక్తుల మైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో సంయుక్తులమై యుందుము. (రోమా 6:5)

యేసు యొక్క మరణములో పౌలు తన ఐక్యతను, యేసు యొక్క పునరుత్థానములో తన ఐక్యతను గూర్చి చెబుతున్నాడు. మనం అదే మాదిరి కలిగుండడమే గాక ఈ క్రింది వాక్య నెరవేర్పు మనలో చూపగలగాలి.

నేను యేసుక్రీస్తును, అనగా సిలువ వేయబడిన యేసుక్రీస్తును తప్ప మరి దేనిని మీమధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని. (1కొరింథీ 2:2)

# సువార్త సభలు


లబిషప్ ఎం.ఎ.పాల్

**విశాఖపట్నం :** యుఎస్ఎ కు చెందిన లివ్వీ నల్లిపోగు, బిషప్ ఎం.ఎ.పాల్, రెవ.డా.నక్కా కృపారావు, బిషప్ కె.ఆర్.సింగ్, రెవ.డా.పి.యేసుపాదం ప్రసంగీకులుగా 'సువార్త సభలు' జరుగుతాయన్నారు. మార్చి 31, ఏప్రిల్ 1&2 తేదీల్లో జరిగిన ఈ సభలకు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వేదికైంది. సభలకు కన్వీనర్ పుట్లా అనిల్ కుమార్. మ్యూజిక్ & క్వయర్ బ్రదర్ జానీ.


మాట్లాడుతున్న లివ్వి నల్లిపోగు
తర్జుమా చేస్తున్న డేవిడ్ రాయ్

విశాఖలో పెద్దలు ఒకేవేదిక పంచుకుంటూ ప్రసంగిస్తున్నారని తెలిసిన క్రైస్తవులు ఒకింత ఆశ్చర్యంతోబాటు సంతోషాన్ని వ్యక్తపరచారు. అందుక్కారణం – ఇప్పటివరకు అలా అందరూ ఒకే వేదికపై ప్రసంగించుట చూడలేదన్నదే. కాని, సభలో బిషప్ ఎం.ఎ.పాల్ ప్రసంగం, పాత్రే ఎక్కువగా కనబడిందన్నది నిజం. బిషప్ కె.ఆర్.సింగ్, డా.యేసుపాదం లు అనివార్య కారణాలవల్ల రాలేకపోయారని చెప్పుకున్నారు. అలాగే నిర్వహణా బాధ్యతంతా రెవ.అనిల్ పాల్ (బిషప్ ఎం.ఎ.పాల్ పెద్ద కుమారుడు చూసుకొన్నారని తెలిసింది. ఏదేమైనా విశాఖలో ఇలాంటి సభలను ఇంకా ముమ్మరంగా జరపాల్సిన అవసరముందని పలువురు విశ్వాసులు కోరుతున్నారు. ఆ విధంగానైనా నాయకులంతా ఏక మవగలరన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తపరుస్తున్నారు.


రెవ.అనీల్ పాల్


రెవ.డా.నక్కా కృపారావు



# ఐ.ఎన్.ఎ.ఎస్. డయాసిస్ సర్టిఫికెట్ల రెన్యూవల్ !


సేవకుల సందేహాలను నివృత్తి చేస్తున్న బిషప్ ప్రభుదాస్


రెవ.దేవసహాయం


హాజరైన సేవకులతో.. ఎడిటర్ శ్రీమతి మంగమ్మ

తెనాలి కేంద్రంగా తెలుగు రాష్ట్రాల్లోనున్న సేవకులకు మ్యారేజీ లైసెన్సులు, డిగ్రీలు ప్రధానం చేస్తున్న ఐ.ఎన్.ఎ.డయాసిస్ బిషప్ ప్రభుదాస్ విశాఖలో ఒకరోజు ఆ యా సర్టిఫికెట్లు పొందిన వారు తిరిగి రెన్యూవల్ చేసుకొనేందుకు అవకాశమిచ్చారు. అందుకు తాటిచెట్లపాలెం దగ్గరున్న అతిథి కళ్యాణమండపం వేదికైంది. స్థానికంగా సేవచేస్తున్న డా.శామ్ ఆనంద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. విశాఖ తాళ్లపాలేనికి చెందిన రెవ.దేవసహాయం వాక్యమందించారు.



ఓఫీర్ దుర్బోధలను, సాక్ష్యాన్ని, పరిశుద్ధాత్మ చెబితే(?!) నేను రాసానని ఆయన చెప్పుకుంటున్న పుస్తకాల్లో దోషాల్నీ వీలునుబట్టి బట్టబయలు చేస్తుంటాం. అలాగే, యేసును గురించి బయలుపరుస్తున్నాయని చెబుతున్న శ్లోకాలు దేవుని వాక్యానికి ఎంత వ్యతిరేకమో, వాటిని ఆయనెంత తప్పుగా అర్థం చేసుకున్నారో / భ్రమపడ్డారో వివరించనున్నాం. చదవండి.. మరనేకులతో పంచుకోండి. దేవుని జ్ఞానమని అబద్ధముగా చెప్పబడిన వాటిని పరిశుద్ధ గ్రంథంలోగల లేఖనములతో పరీక్షించి ఆపై నమ్మాలని ఈ సందర్భంలోనూ కోరుతున్నాం - బ్రదర్ వైకెయార్



మే నెలనుంచి అందరికి అందుబాటులోకి రానున్నాయి. తప్పక చూడండి.. ఆశ్చర్యం కలిగించక మానవు!

ధుర్బోధలపై
క్రైస్తవనాడు 'సత్యాగ్రహం!
...క్రైస్తవులు మోసపోకుండేందుకు..!

# బెతెస్థ మినిస్ట్రీస్ వారి విమోచన పండుగలు



వాక్యమందిస్తున్న డా.ఎలీషా ఆనంద్



<u>గాజువాక, విశాఖపట్నం :</u> స్థానిక సమతానగర్ కమ్యూనిటీ హాల్లో బెతెస్థ మినిస్ట్రీస్ వారు విమోచన పండుగలు నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగిన ఈ సభల్లో బెతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ పరమానందం, వారి పెద్ద కుమారుడు డా.ఎలీషా ఆనంద్ లు వాక్యమందించారు. విశాఖ ముఖ్యకేంద్రంగా సేవను జరిగిస్తున్న బెతెస్థ మినిస్ట్రీస్ వారు గాజువాక మరియు అడ్డురోడ్డు దరినున్న కోటవురట్ల గ్రామంలో డా.ఎలీషా ఆనంద్ పాస్టర్గా సేవను విస్తరింపజేస్తున్నారు. ఆ యా ప్రాంతాల్లో సేవ జరిగించుటలో డా.ఎలీషా ఆనంద్ దంపతులు ఎనలేని కృషి చేస్తున్నారని తెలుస్తోంది.

విమోచన పండుగలు గాజువాక ప్రాంతంలోనున్న వారిని మరింత బలపరిచేందుకు ఏర్పాటు చేయబడినవని ఆ సంఘ విశ్వాసులే సాక్ష్యమిస్తున్నారు. జిల్లాలు దాటి ఇతర రాష్ట్రాల్లోను సేవను విస్తరిస్తూ జరిపేందుకు పాస్టర్ పరమానందం మరియు వారి కుమారులైన డా.ఎలీషా ఆనంద్, శామ్ ఆనంద్ల కృషే కారణమని విశ్వాసులు సంతోషంగా చెబుతుంటారు. పాస్టర్ పరమానందం సేవలో ఇతర ప్రాంతాలకు వెళ్తే విశాఖలో సేవను ఆయన చిన్న కుమారుడు డా.శామ్ ఆనంద్ చూసుకొంటారని విశ్వాసులు ఆ కుటుంబాన్ని గురించి సాక్ష్యమిచ్చుట ఎంతైనా అభినందించదగింది. ఈ కుటుంబం ప్రతియేటా 'విమోచన పండుగలు' నిర్వహించుట 'క్రైస్తవనాడు' పాఠకులకు తెలిసిందే!

# ఎవరో.. ఎక్కడివాడో.. ముగింపు బాగుంది!

❑ **విజయనగరం ఎస్ఎంబి చర్చ్ ఆదరించింది**

<u>విజయనగరం :</u> **ఆ**యన పేరు డి.వీరాస్వామి. ఎవరూలేని అనాథలా ఒంటరిగా మిగిలారు. జీవిత చరమాంకానికి వచ్చేసిందని ఎరిగారు. బాగోగులు పట్టించుకునే వారెవరూ లేరు. 'ఏ దిక్కూలేని వాడికి దేవుడే దిక్కు' అని జీవితాన అప్పుడప్పుడు విన్న మాట గుర్తొచ్చిందో ఏమో! విజయనగరం 'సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్' దరి చేరారు. సంఘ గత కొద్ది నెలలనుండి అక్కున చేర్చుకుంది.. ఆదరించింది.





సంఘ సెక్రటరీ 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ ఆయనకు కొడుకులా బాధ్యత తీసుకున్నారు. సంఘంలోనే డి.వీరస్వామిని ఉండమన్నారు. ఈమధ్యే అనారోగ్యం పాలయ్యారు. ఆపరేషన్ అవసరమైతే డా.ఆర్.ఎస్.జాన్ చేయించారు. కోలుకున్న వీరాస్వామి మట్టలాదివారంనాడు సంఘమంతా ఆ యా కార్యక్రమాలలో.. ఆరాధనలో ఉండగా ప్రభుచెంతకేగారు. చివరగా డా.ఆర్.ఎస్.జాన్ కుమారుడు సన్ని ద్వారా కాస్త నీరు తాగి ఆ బాబు చేతిలోనే తుదిశ్వాసవిడిచారు. జీవితం ఎలాగడిచిందో ఏమోగాని.. ముగింపు మాత్రం ఎంత బావుందో అని సంఘమంతా ఆయన పార్థివ దేహాన్ని దర్శించినప్పుడు అనుకున్నారు. ఆయన సమాధి కార్యక్రమాన్నంతా డా.ఆర్.ఎస్.జాన్ కుటుంబీకులు, ట్రెజరర్ ఎం.ఎ.నాయుడు, సంఘ పెద్దలు నిర్వర్తించారు.

<u>కొసమెరుపు :</u> డి.వీరాస్వామి విజయనగరంలోనే ఎరుకల వీధికి చెందినవారని, తనకో చిన్న ఇల్లు ఉందని, దాన్ని 'సంఘానికి' రాసిస్తానని ఈమధ్యే చెప్పారట! అలా చెప్పి సంఘానికి అది చెందేట్లు రాసిచ్చారనీ తెలిసింది. అందుక్కారణం గతేడాదిలో ప్రభువునందు నిద్రించిన సువార్తికురాలు దొడ్డి పార్వతి బతికున్నప్పుడు చెప్పిన మాట – మనకెవరూ లేరు.. మనకున్న ఈ ఇంటిని దేవుని సేవకు ఇవ్వాలందిట. ఆ మాటను తన మరణానికి ముందిలా నెరవేర్చారు దొడ్డి వీరాస్వామి. **'మనము అలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంటకోతుము. కాబట్టి మనకు సమయము దొరికినకొలది అందరియెడలను, విశేషముగా విశ్వాసగృహమునకు చేరినవారియెడలను మేలుచేయుదము'.** అన్న దేవుని మాట అటు ప్రభువునందు నిద్రించిన వీరాస్వామిలోను, ఇటు సంఘానికి నెరవేరిందన్న సంతోష వాతావరణం నాడక్కడ కనిపించింది.

# డా.డేవిడ్ కిరణ్ కుమార్ ప్రసంగాలతో సభలు!

<u>తూ.గో.జిల్లా :</u> **వి**శాఖ జిల్లా అడ్డురోడ్డు దరి క్రైస్ట్ సాల్వేషన్ సంఘం నాయకులు డా.డేవిడ్ కిరణ్ కుమార్ తూ.గో.జిల్లాలో పలుచోట్ల సభల్లో ప్రసంగించారు. వీరు తమ ప్రాంతంలో సేవకులకు ఎంతో సహకారులుగా ఉంటారన్న సాక్ష్యం పొందినవారు. జిల్లాలు దాటి సేవకులను, విశ్వాసులను ప్రసంగాలతో బలపరుస్తున్న విధానాన్ని చూసి, ఈయన తండ్రిని మించి సేవ జరిగిస్తున్నారన్న సాక్ష్యాన్ని పొందుతున్నారు. డా.బి.డేవిడ్ కిరణ్కుమార్ తండ్రి రెవ.బిజెవి ప్రసాద్ ఇప్పుడు లేకున్నా ఆయన ప్రభువునందు నిద్రిస్తూ అప్పగించి వెళ్లిన సేవలను విస్తరిస్తున్న విధానాన్ని చూస్తున్న వారి తండ్రి సమకాలీనులు, స్నేహితులు, విశ్వాసులు సంతోషిస్తున్నారు. డా.డేవిడ్ కిరణ్కుమార్ సేవ విస్తరించేందుకు ఆయన తల్లి కన్నీటి ప్రార్థన, ఉన్నతోద్యోగినియైన ఆయన శ్రీమతి సహకారం ఎంతైనా ఉంది.

వాక్యమందిస్తున్న డా.డేవిడ్ కిరణ్ కుమార్





# బిషప్ యెహోషువా (హైద్రాబాద్) ప్రసంగంతో సేవకుల సదస్సు

<u>పి.యం.పాలెం, విశాఖపట్నం :</u> స్థానిక రెవ.డా.గిరి మోజెస్ చర్చ్లో రెవ.బాలరాజు అధ్యక్షులుగానున్న మధురవాడ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కాపర్లు, విశ్వాసులతో సదస్సు జరిగింది. సదస్సులో ప్రసంగించేందుకు హైద్రాబాద్ కేంద్రంగా దేశవిదేశాల్లో సేవలందిస్తున్న బిషప్ యెహోషువా (జాషువా) ఆహ్వానించబడ్డారు. కార్యక్రమ నిర్వాహణ ఆద్యంతం రెవ.బాలరాజు పర్యవేక్షణలోనే జరిగిందని తెలిసింది. స్థానిక రాజకీయ నాయకులు, మినిస్టర్ గంటా శ్రీనివాసరావు, విశాఖ ఎంపి హరిబాబు తదితరులు పాల్గొంటారని ముద్రించబడిన కరపత్రాలవల్ల వారంతా వస్తారని సేవకులు ఆశించారు. కాని, వారు హాజరుకాలేదు. సేవపైనే గురికలిగిన బిషప్ యెహోషువా మాత్రం అవేవీ పట్టించుకోకుండా కూడినవారందరికీ సువార్త ఎలా అందించాలన్న దానిపైనే దృష్టించారు. అందరికీ ప్రభువుని గూర్చిన సువార్తను సులువైన మాటల్లో అందించారని నాడు ఆ సదస్సులో పాల్గొన్న పలువురు చెబుతున్నారు.



వాక్యమందిస్తున్న బిషప్ యెహోషువా (జాషువా)



ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# సణుగుడు

హృదయములో నుండి తొలగించవలసిన మరియొక పాపము 'సణుగుడు' ఇశ్రాయేలు ప్రజలు ప్రతి విషయములో సణుగుతూ సంహారకునిచేత నశించారు. దేవుడు ఐగుప్తు దాస్యమునుండి ఫరోయొక్క బానిసత్వమునుండి వారిని విడిపించి వాగ్దానదేశమైన కనానుకు నడిపిస్తున్నాడనే కృతజ్ఞత లేదు గాని మాకు నీళ్ళు లేవు, ఆహారము లేదు మాంసము లేదు అంటూ దేవుని చేత ఏర్పరచబడిన నాయకుడైన మోషే మీద సణుగుతున్నందున వాగ్దాన దేశమైన కనానులో ప్రవేశించలేదు. అరణ్యములోనే కుప్పలుగా కూలిపోయారు. దేవుని ఉగ్రతకు గురయ్యారు.


డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైదరాబాద్)

**'మీరు సణుగకుడి; వారిలో కొందరు సణిగి సంహారకుని చేత నశించిరి. ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధికలుగుటకై వ్రాయబడెను'** – 1 కొరింథీ. 10:10,11.

ఇశ్రాయేలు ప్రజలను గూర్చి పరిశుద్ధ గ్రంథములో వ్రాయబడింది. ఎందుకంటే ఈ యుగాంతమందున్న మనకు బుద్ధిచెప్పడానికి పరిశుద్ధాత్ముడు లేఖనములలో వ్రాయించాడు. ఇశ్రాయేలు ప్రజలకు సంభవించింది మాకెందుకు సంభవిస్తుందని అనుకోకండి. 'సణుగుడు' దేవునికి అయిష్టము. మనలో కూడ సణుగుడు అనే పాపముంటే దేవుడు శిక్షిస్తాడని నేర్చుకోవాలి.

**'సణుగుడు'** అర్థము స్తుతిహీనత అని చెప్పవచ్చు. మన హృదయములో స్తుతి, కృతజ్ఞత భావము లేకుంటేనే సణుగుడు ఉంటుంది. కొన్ని కుటుంబములలో ఎప్పుడూ సణుగుడే వినబడుతుంది. అట్టి కుటుంబములలో దేవుని ఆశీర్వాదముండదు. అందుకే సణుగుడు అనే పాపము మనలో ఉంటే తొలగించుకోవాలి. నీ హృదయము ఎల్లప్పుడు స్తుతితో నింపబడాలి. ప్రతి విషయములో దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. ఇశ్రాయేలు ప్రజలు చేయు స్తోత్రము మీద దేవుడు ఆసీనుడై యుంటాడు. నీవు దేవుని స్తుతించి ఆరాధించినప్పుడు దేవుని సన్నిధితో నిండిపోతావు. స్తుతించినప్పుడు దేవుడు మన మధ్యకు దిగివస్తాడు. స్తుతిలో గొప్ప శక్తి ఉంది. అందుకే సణుగుడు అనే పాపమును విడిచిపెట్టాలి. సణుగుతూ గొణుగుతూ ఉంటే దేవుని సన్నిధిని కోల్పోతావు.

గొప్ప దైవజనుడైన పాల్ యాంగిచో గారు ప్రతి ఉదయం లేచిన వెంటనే యేసురక్తమును కొనియాడుతాడు. దేవుని నామములతో దేవుని స్తుతిస్తాడు; ఇదే అతని విజయవంతమైన సేవా జీవితము యొక్క రహస్యము, సంఘము దీవింపబడి అత్యధికముగా అభివృద్ధి పొందుటకు కారణమని చెపుతాడు. కావున సణుగుడులు సంశయములను మానివేయాలి. దేవుడు చేసిన మేలులను జ్ఞాపకము చేసుకోవాలి. ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకూడదు. నీవు ఏ బండ నుండి చెక్కబడినావు? ఏ గుంట నుండి త్రవ్వబడినావో ఎప్పుడూ నీ గత జీవితమును జ్ఞాపకము చేసికొని దేవుని స్తుతించాలి. నిన్ను ఏ స్థానము నుండి లేవనెత్తి ఈ స్థానమునకు తెచ్చాడో జ్ఞాపకము చేసికొని దేవుని కృపను కొనియాడాలి. మేము ఏమైయున్నామో అది నీ కృపయే అని దేవుని స్తుతించాలి. దేవుడు దావీదును ఎంతగా హెచ్చించాడంటే గొఱ్ఱెల కాపరిని రాజుగా చేశాడు. అందుకే దావీదు ఎప్పుడూ దేవుని స్తుతిస్తాడు. తన గత జీవితము మరచిపోకుండా తన రాజభవనములో దుడ్డుకర్ర తగిలించి ఉంచాడని చరిత్రకారులు అంటుంటారు.

**"యెహోవా నాకు చేసిన ఉపకారములన్నిటికి నేనాయనకేమి చెల్లించుదును?"** – కీర్తనలు 116:12

**"నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. నా అంతరంగముననున్న సమస్తమా, ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము. నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము"** – కీర్తనలు 103:1,2

**"నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను. నిత్యము ఆయన కీర్తి నానోట నుండును"** – కీర్తనలు 34:1

**"రాజైన దావీదు వచ్చి యెహోవా సన్నిధిని కూర్చుండి ఈలాగు మనవి చేసెను – దేవా యెహోవా, నీవు నన్ను ఇంత హెచ్చులోనికి తెచ్చుటకు నేను ఎంతటివాడను? నా యిల్లు ఏమాత్రపుది?"** – 1 దినవృత్తా.17:16

1 దినవృత్తాం. 17వ అధ్యాయములో దావీదు – దేవుడు చేసిన మేలులన్ని జ్ఞాపకము చేస్తూ దేవుని స్తుతిస్తూ ప్రార్థిస్తాడు. దావీదు జీవితములో స్తుతి ఉన్నందుకు దేవుని హృదయానుసారుడయ్యాడు.

కొందరు మా సామర్థ్యము ద్వారా మేము ఉన్నత స్థితికి వచ్చామని అహంభావముతో దేవుని స్తుతించరు. అది కీడుకు కారణమవుతుంది. నాకు వివాహమైన మొదటి కొన్ని సంవత్సరములు ప్రతి విషయమునకు సణిగేదానిని. అప్పుడు నాకు దేవుని జ్ఞానము లేనందున కొన్ని కార్యములు తట్టుకొనే శక్తిలేక ప్రతిదానికి సణుగుతు, గొణుగుతు ఉండేదానను. నా తల్లి రేచల్ మాథ్యూగారు నన్ను పిలిచి – నీవు ఎప్పుడూ సణుగుతూ ఉంటే నీ కుటుంబము పాడవుతుంది. కీడు, మరణము సంభవిస్తుంది. జాగ్రత్త! నీకేదైనా బాధవుంటే ప్రార్థన చేయమని, సణుగుడు మానివేసి దేవుని స్తుతించమని హెచ్చరించింది. ఆమె ఏలాగు చెప్పిందో ఆలాగే నా కుటుంబములో హఠాన్మరణము సంభవించింది. నా ప్రథమ సంతానమైన $3^{1/2}$ సంవత్సరాల పాపను దేవుడు నాయొద్దనుండి తీసేశాడు. చాలా చక్కని అందమైన బిడ్డ. నేనెంతో ప్రేమించిన కుమార్తెను కోల్పోయాను. అప్పటి నుండి సణుగుడు పూర్తిగా మానివేశాను. సణుగుడు ఉన్నచోట తప్పకుండ సంహారముంటుంది. కాబట్టి సణగడము మానివేయాలి. ఈ పాఠము నా జీవితములో నేర్చుకోవడానికి గొప్ప మూల్యం చెల్లించవలసి వచ్చింది. నా ప్రథమ కుమార్తెను కోల్పోయాను, ఇశ్రాయేలు ప్రజలు కూడ సణిగి సంహారకుని చేత నశించారు.

**"వారి మధ్యనున్న మిశ్రితజనము మాంసాపేక్ష అధికముగా కనుపరచగా ఇశ్రాయేలీయులును మరల ఏడ్చి – మాకెవరు మాంసము పెట్టెదరు? ఐగుప్తులో మేము ఉచితముగా తినిన చేపలును కీరకాయలును దోసకాయలును కూరాకులును ఉల్లిపాయలును తెల్లగడ్డలును జ్ఞాపకమునకు వచ్చుచున్నవి. ఇప్పుడు మా ప్రాణము సొమ్మసిల్లెను. ఈ మన్నా కాక మా కన్నుల యెదుట మరేమియు లేదని చెప్పుకొనిరి"** – సంఖ్యాకాం. 11:4-6.

దేవుడు ప్రతిరోజు పరలోకము నుండి మన్నాను కురిపిస్తున్నాడు. దానికొరకు వారేమి ప్రయాసపడటము లేదు. మన్నా బలమైన పోషకాహారము ఎంతో శ్రేష్ఠమైనది ఇచ్చినందుకు దేవుని స్తుతించకుండ ఈ మన్నా తిని తిని విసిగిపోయాము. మాకు మంసము ఎవరు పెడతారని మాంసాపేక్షగలవారై దేవునిపై, దేవునిచే ఏర్పరచబడిన మోషేపై సణుగుతున్నారు. వారికి తృప్తిలేదు. జీవితములో తృప్తి లేకుంటే సణుగుతూ ఉంటారు. శాకాహారముంటే మాంసాహారము కావాలి. మటన్ తింటే ఫిష్ కావాలనిపిస్తుంది. ఉన్నవాటికి స్తుతించకుండ లేనివాటి కొరకు సణుగుతుంటారు. ఎంత కృతజ్ఞతలేని జనులు. లేవు లేవు అంటూ సణుగుతుంటారు. దేవుడు చేసిన మేలులను వెంట వెంటనే మరచిపోయి మోషే మీద తిరుగబడుతున్నారు.

**"ఈ కానిచోటికి మమ్ము తెచ్చుటకు ఐగుప్తులోనుండి మమ్మును ఏల రప్పించితివి? ఈ స్థలములో గింజలు లేవు అంజూరలు లేవు ద్రాక్షలు లేవు దానిమ్మలు త్రాగుటకు నీళ్లే లేవనిరి"** – సంఖ్యాకాం. 20:5

ఈ స్వభావము వాక్యము ధ్యానిస్తున్న మనలో ఉందేమో స్వపరీక్ష చేసుకోవాలి. మనకు బుద్ధికలుగుటకే ఈ దృష్టాంతములన్నీ పరిశుద్ధాత్మ దేవుడు వ్రాసిపెట్టాడు.

కొందరు పేరుకే విశ్వాసులు. ఉదయం నిద్రలేచినది మొదలు అది లేదు, ఇది లేదు అంటూ సణుగుడుతో దినమును ఆరంభిస్తారు. గ్యాస్ లేదు, రేషన్ లేదు, పిల్లల ఫీజు కట్టడానికి డబ్బు లేవు. సరుకులు సామాగ్రి లేదు, మాంసము లేదు, పిల్లలకు బుద్ధి లేదు, ఆరోగ్యము లేదు అంటూ సణుగుతుంటారు. అట్టివారిపై దేవుని వేటు పడుతుంది. కీడు కలుగుతుంది. లేదు లేదు అంటుంటే లేకుండానే పోతుంది. అందుకే విశ్వాసి ఎప్పుడూ ఉన్నవాడును అనువాడునైన దేవుడున్నాడు; ఆయన నాకు సరిపోయినవాడు అంటూ దేవుని స్తుతించాలి. సిలువలో మనకొరకు ప్రాణమునే అర్పించిన ప్రభువు అవసరతలు తీర్చడా? తప్పక తీరుస్తాడు. దేవుని ముందు నీ అవసరతలు ఏపాటివి. సమస్తము నీకు ధారాళముగా అనుగ్రహించగలడు. అందుకే ఎల్లప్పుడు దేవుని స్తుతించాలి.

సణుగుడు దేవుడు సహించని పాపమని గ్రహించాలి. కొందరు కారణములేకుండా సణుగుతుంటారు. వర్షం పడినా సణుగుతారు, పడకున్నా సణుగుతారు. ఏదైనా పని జరిగినా – జరుగక పోయినా సణుగుతారు. ఆకలితో ఉన్నా కడుపునిండినా సణుగుతారు. వారి శరీరములో హై.బి.పి. లాంటి బలహీనత ఏదైనా ఉంటుందేమో తెలియదు కాని 24 గంటలు సణుగుతుంటారు. అట్టివారు దేవుని శిక్ష పొందుతారు. సణిగిన ఇశ్రాయేలు ప్రజలు కనాను రాజ్యము చూడలేదు. సణుగులు సంశయములు మాని ఎల్లప్పుడు దేవుని స్తుతించాలి. మన అవసరము ఏదైనా దేవుడు తన మహదైశ్వర్యములో నుండి తీర్చగలడు. తన ప్రాణమే క్రయధనముగా ఇచ్చిన ప్రభువుండగా నీకే కొదువ ఉండదు. భూమ్యాకాశములను సృజించిన యెహోవావలననే నీకు సహాయము కలుగుతుందని విశ్వసించాలి.

**"కొండలతట్టు నా కన్నులెత్తుచున్నాను నాకు సహాయము ఎక్కడనుండి వచ్చును? యెహోవా వలననే నాకు సహాయము కలుగును ఆయన భూమ్యాకాశములను సృజించినవాడు"** – కీర్తనలు 121:1,2.

ఇశ్రాయేలు ప్రజలు వారి సుదీర్ఘ ప్రయాణములో ప్రతి విషయములో సణిగారు గాని ఎక్కడా దేవుని స్తుతించలేదు. కృతజ్ఞతాభావము లేదు. దేవదూతలు భుజించే ఆహారము దేవుడిచ్చారు. పగలు మేఘస్తంభముగా రాత్రి అగ్నిస్తంభముగా యుండి వారిని నడిపించాడు. నీళ్లడిగితే బండనుండి నీళ్లనిచ్చాడు. మాంసమడిగితే పూరేళ్లను కురిపించాడు. సకల విద్యలలో ప్రావీణ్యుడైన మోషేను నాయకుడిగా ఇచ్చాడు. వారి ప్రయాణములో వారు వేసుకున్న చెప్పులు అరిగిపోలేదు. వారి వస్త్రములు పాతగిల్లలేదు. మారా అనుభవమును మధురముగా మార్చాడు. ఎర్ర సముద్రమును పాయలుగాజేసి ఆరిన నేలను వారిని నడిపించాడు. దేవుడు ఎంతో అద్భుతముగా వారిని నడిపిస్తుంటే మోషేపై అనాలోచితముగా తిరుగబడుతున్నారు.

**"అంతట వారు మోషేతో – ఐగుప్తులో సమాధులు లేవని యీ యరణ్యములో చచ్చుటకు మమ్మును రప్పించితివా? మమ్మును ఐగుప్తులోనుండి బయటికి రప్పించి మమ్మును ఇట్లు చేయనేల? మా జోలికి రావద్దు, ఐగుప్తీయులకు దాసులమగుదమని ఐగుప్తులో మేము నీతో చెప్పినమాట యిదే గదా; మేము ఈ అరణ్యమందు చచ్చుటకంటె ఐగుప్తీయులకు దాసుల మగుటయే మేలని చెప్పిరి"** – నిర్గమకాం. 14:11,12.

ఐగుప్తు బానిసత్వము నుండి కఠినమైన వెట్టిచాకిరి నుండి దేవుడు విడిపిస్తే వారు దేవుని స్తుతించకుండ – ఐగుప్తులో సమాధులు లేవని ఈ అరణ్యములో చావడానికి మమ్మును తీసికొచ్చావా? ఈ అరణ్యములో చావడము కంటె ఐగుప్తులో బానిసలుగా ఉండడమే మేలని అంటున్నారు. కొందరు విశ్వాసులు ఇలానే మాట్లాడి దాని ఫలము పొందుతారు. ఉన్నవాటి కొరకు స్తుతించకుండా లేని వాటి కొరకు సణగడము దేవుని చిత్తము కాదు. ఇశ్రాయేలీయులు చేసిన తిరుగుబాటుకు, నాయకుడైన మోషే దేవుని యొద్ద మొఱ్ఱ పెట్టగానే దేవుని కనికరము పొందుతారు. లేకుంటే వారి తిరుగుబాటు స్వభావమును బట్టి శిక్షిస్తే ఏమయిపోయేవారో గాని మోషే ప్రార్థనలు బట్టి వారిని కనికరించాడు.

**"ఆయన సముద్రమును పాయలుగా చేసి వారిని అద్దరికి నడిపించెను. ఆయన నీటిని రాశిగా నిలిపెను. పగటివేళ మేఘములోనుండియు రాత్రి అంతయు అగ్ని ప్రకాశములోనుండియు ఆయన వారికి త్రోవ చూపెను. అరణ్యములో ఆయన బండలు చీల్చి సముద్రమంత సమృద్ధిగా వారికి నీరు త్రాగనిచ్చెను. బండలోనుండి ఆయన నీటికాలువలు రప్పించెను. నదులవలె నీళ్లు ప్రవహింపజేసెను. అయినను వారు ఆయనకు విరోధముగా ఇంకను పాపము చేయుచునే వచ్చిరి. అడవిలో మహోన్నతుని మీద తిరుగబడిరి. వారు తమ ఆశకొలది ఆహారము నడుగుచు తమ హృదయములలో దేవుని శోధించిరి. ఈ అరణ్యములో దేవుడు భోజనము సిద్ధపరచగలడా యనుచు వారు దేవునికి విరోధముగా మాటలాడిరి. ఆయన బండను కొట్టగా నీరు ఉబికెను. నీళ్లు కాలువలై పారెను. ఆయన ఆహారము ఇయ్యగలడా? ఆయన తన ప్రజలకు మాంసము సిద్ధపరచగలడా? అని వారు చెప్పుకొనిరి"** – కీర్తనలు 78:13-20.

ధూళి అంత విస్తారముగా మాంసము కురిపించాడు. కడుపార తిన్నారు. వారు ఆశించినది వారికిచ్చాడు గాని దేవుడు చేసిన మేలులు మరచిపోయి మహోన్నతుడైన దేవునికి విరోధముగా మాట్లాడినందున దేవుని ఉగ్రత వారి పైకి వచ్చింది.

**"ధూళి అంత విస్తారముగా మాంసమును సముద్రపు ఇసుక రేణువులంత విస్తారముగా రెక్కలు గల పిట్టలను ఆయన వారిమీద కురిపించెను. వారు కడుపారా తిని తనిసిరి వారు ఆశించిన దానిని ఆయన అనుగ్రహించెను. వారి ఆశ తీరకమునుపే ఆహారము ఇంకా వారి నోళ్లలో నుండగానే దేవుని కోపము వారిమీదికి దిగెను"** – కీర్తనలు 78:27,29,30,31.

ఇశ్రాయేలీయుల జీవితమును గూర్చి వాక్యము ధ్యానించినప్పుడు దైవభయం కలిగి సణుగుడు మానివేసి స్తుతితో మన హృదయములు నింపుకోవాలి. సణిగి సంహారకుని చేత నశించకుండ దేవుని స్తుతించి ఆయన కృపకు పాత్రులు కావాలి. దేవుడు ఇది చేయగలడా? అది చేయగలడా? అని దేవుని శక్తిని అనుమానించకూడదు. దేవునికి సమస్తము సాధ్యమని, ఆయన చేయలేని కార్యము ఏదీ లేదని, ఆయన సర్వశక్తిగల దేవుడని విశ్వసించాలి. విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి నిజస్వరూపము, అదృశ్యమైనవి ఉన్నవనుటకు రుజువైయున్నది. విశ్వాసము లేకుండా దేవునికిష్టులై యుండుట అసాధ్యము. తనను వెదకువారికి దేవుడు ఫలము అనుగ్రహిస్తాడని నమ్మాలి. గత కాలములో దేవుడు చేసిన మేలులన్నీ జ్ఞాపకము చేసికొని దేవుని స్తుతించాలి. అప్పుడు దేవుని రక్షణను చూడగలవు.

**"స్తుతియాగము అర్పించువాడు నన్ను మహిమపరచుచున్నాడు. నేను వానికి దేవుని రక్షణ కనుపరచునట్లు వాడు మార్గము సిద్ధపరచుకొనెను"** – కీర్తన 50:23

దేశములో ప్రముఖులైన వారు ప్రధాన మంత్రిగాని రాష్ట్రపతిగాని వస్తున్నాడంటే ఎయిర్‌పోర్ట్ నుండి వారు వచ్చే మార్గమంతయు శుభ్రపరచి అలంకరిస్తారు. ఆలాగే దేవుని సన్నిధి నీ జీవితములోకి రావాలంటే హృదయములో నుండి ప్రతి పాపము తొలగించుకొని స్తుతియాగము అర్పించాలి. సణుగులు సంశయములు వదిలిపెట్టాలి. దేవుని గూర్చి యుక్తమైన మాటలు మాట్లాడాలి. అప్పుడు నీ వ్యక్తిగత, కుటుంబ జీవితములో అద్భుతములు చూస్తావు.



SMB Church
M.G.Road, Vizianagaram.

ప్రభువు సేవలో..
ప్రజాసేవలో అనితర సాధ్యమైన రీతిలో
ముమ్ముందుకు సాగుతూ, అక్కరగల అనేకుల
అక్కరలను తీరుస్తూ, ప్రభువు పరిచర్యలో
సేవకులు ఏ కార్యం తలపెట్టినా మేమున్నామని
భరోసానిస్తూ.. ప్రోత్సహిస్తున్న సిమ్స్ సంఘ
పెద్దలకు మా కృతజ్ఞతలతోబాటు
సంఘస్తులకు, అందరికీ
ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుతున్నాం.
- ఉత్తరాంధ్ర జిల్లాల సేవకులు,
నాయకులు మరియు విశ్వాసులు.

ఈస్టర్ శుభాకాంక్షలు
- సంఘ పెద్దలు మరియు విశ్వాసులు



పాస్టర్ & ప్రెసిడెంట్
రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్



సెక్రటరీ : 'సంఘమిత్ర'
డా.ఆర్.ఎస్.జాన్



ట్రెజరర్
రెవ.ఎం.ఎ.నాయుడు

# సంచలనాత్మక నిర్ణయాలతో.. దూసుకెళ్తున్న వాల్తేర్ సెమెట్రీ (సమాధుల దొడ్డి) బోర్డ్!

(మొదటిపేజీ తరువాయి) తెలుగు రాష్ట్రాల్లో ఏ జిల్లానుంచైనా క్రైస్తవులు విశాఖలో అడుగిడితే దర్శనీయ స్థలాల్లో ఒకటిగా వాల్తేర్ సెమెట్రీ ప్రాంగణం తయారైందన్నది నిజం! ఇక్కడకొస్తే వందల చరిత్రకు ఆనవాళ్లు కనబడి ఆశ్యర్యం కలిగిస్తాయి. క్రైస్తవ్యానికి తమ సేవలతో, సాహిత్యంతో.. మరెన్నో రకాలుగా సేవలందించి ప్రభువునందు నిద్రించిన వారి సమాధులు, వారి సేవలకు సాక్ష్యులుగా ఇక్కడ కన్పడతాయి. నేటి తరం వారిని అవి పురిగొల్పకమానవని పెద్దల సంతోషంగా చెప్పుట విశాఖలో చూడగలం.. వినగలం.

సుమారు 250 సం॥ క్రైస్తవ చరిత్రకు ఆనవాళ్లుగా ఉన్న మరో రెండు పురాతన సమాధుల దొడ్డిల్లో ఒకటి **'బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ సెమెట్రీ' (క్రీ.శ.1660)** పేరుతో విశాఖ వన్‌టౌన్‌లో కనబడితే, మరొకటి జగమెరిగిన జగదాంబ జంక్షన్‌లో **'రిజమెంటల్ లైన్స్ సెమెట్రీ' (క్రీ.శ.1847)** పేరుతో కనబడుతుంది. అవి ఇన్నాళ్లు మూతపడి సంచారానికి అయోగ్యంగా ఉంటూ చరిత్రలో కనుమరుగయ్యే దశలో నేడున్న పాలకవర్గం వాటిపై దృష్టిసారించింది. తత్ఫలితం? వాటికున్న అన్ని రకాల అవరోధాల్ని అధిగమించి, వాటినీ క్రైస్తవులకు అందుబాటులో ఉంచారు. భావితరాలకు వందల సంవత్సరాల చరిత్రను తెలుసుకునే భాగ్యాన్నీ కలిగించనున్నారు. అందుకెన్నో ప్రయాసలు పడింది ప్రస్తుతమున్న బోర్డు. జగదాంబ దగ్గరున్న సమాధులదొడ్డి చుట్టూ చీకటి మబ్బుల్లా కమ్మేసి, ఇక్కడో పురాతన క్రైస్తవ సమాధులదొడ్డి ఉందన్న సంగతిని తెలియకుండా చేసిన ప్రచారహోర్డింగులను తొలగించారు. ఇది అనూహ్యమైన సాహసోపేతమైన చర్య. అందుకై ప్రస్తుత బోర్డు అధ్యక్షులు రెవ.జార్జ్ చీడి చేసిన కృషి ఎనలేనిది. తద్వారా కేసులనూ ఎదుర్కొన్నారని తెలిసింది. అనితరసాధ్యమైన సేవలతో బోర్డు అధ్యక్ష్యులు రెవ.జార్జ్ చీడి, కార్యదర్శి రెవ.గొంపాన మాథ్యూపీటర్, ట్రెజరర్ రెవ.ఫాదర్ థామస్ పుల్లెట్ మరియు మిగతా బోర్డు మెంబర్లు విశాఖ క్రైస్తవులకు గుర్తుండిపోతారన్న సాక్ష్యాన్ని పొందారు.. పొందుతున్నారు!



విశాఖ - 1 టౌన్‌లో
'బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ సెమెట్రీ' (క్రీ.శ.1660)



విశాఖ - 2 టౌన్‌లో
'రిజమెంటల్ లైన్స్ సెమెట్రీ' (క్రీ.శ.1847)





విశాఖ - 3 టౌన్‌లో
'వాల్తేర్ సెమెట్రీ (క్రీ.శ.1804)

## సమాధుల దొడ్డికై కొత్త స్థలాన్ని.. ప్రభుత్వం కేటాయించేనా?!

ప్రస్తుతమున్న స్థలం సమాధులతో నిండు కోవడంవల్ల మరో స్థలానికై బోర్డువారు గత ప్రభుత్వం నుంచి ప్రస్తుతమున్న తెలుగుదేశం ప్రభుత్వం వరకు ప్రయాసపడుతూనే ఉన్నారు. అందుకై కలవాల్సిన మంత్రుల్ని, అధికారుల్ని కలుస్తూనే ఉన్నారు. అంతెందుకు సాక్షాత్తూ ముఖ్యమంత్రే క్రైస్తవులకు విశాఖలో చేసిన వాగ్దానాల్లో సమాధులదొడ్డికి స్థల కేటాయింపు ఓ అంశమైంది. దాని వల్ల క్రైస్తవులకు నమ్మకం కలిగింది. కాస్త ధీమా ఏర్పడింది. అయినా నేటికీ స్థలం దక్కలేదు. దక్కకపోవడానికి ఉన్న అవరోధాలేంటో కచ్చితంగా ఎవరికీ ఇంకా తెలియటంలేదు. కాని, అధికారుల మాటల్లో.. ప్రభుత్వ స్థలాలు ఎక్కడ లభ్యంగా ఉన్నాయో వాటి సర్వేనెంబర్లేంటో మీరు మాకు తెలిపితే అవకాశాన్ని బట్టి ఆ స్థలాన్ని మీకు కేటాయిస్తామంటున్నారట! ప్రభుత్వ స్థలాల విషయం సంబంధిత అధికారులకే తెలియకపోతే మనకెలా తెలుస్తుందన్నది విశాఖ క్రైస్తవనాయకుల మాట!

స్థలం కోసం ఇన్ని ప్రయాసలు పడుతున్న బోర్డు వారు ఇప్పటి వరకు సమాధికై వచ్చేవారికి విశాఖలో వివిధ ప్రాంతాల్లోనున్న క్రైస్తవ సమాధుల దొడ్డుల్లో సమాధిని జరగనిచ్చేవారు. అదెన్నాళ్లో సాగదని ఎరిగిన బోర్డు ఓ సంచలనాత్మక లేక వివాదాస్పద నిర్ణయాన్ని తీసుకుంది. ప్రభుత్వం స్థలమిచ్చేవరకు ఆ నిర్ణయాన్నే కొనసాగిస్తామని 'క్రైస్తవనాడు'కు బోర్డువారు తెలిపారు. ఆ సంచలనాత్మక వివాదాస్పదమైన నిర్ణయమేంటో చదివేయండి మరి. చదివితే అది వివాదం కాదని, ప్రస్తుత స్థలాభావ పరిస్థితిని బట్టి అత్యవసరమన్న నిర్ణయానికి విశాఖ క్రైస్తవులు వస్తారనే అనేకులు భావిస్తున్నారు.

## బోర్డువారి సంచలనాత్మకమైన నిర్ణయం!

ఇకపై సమాధులదొడ్డిలో ఇండివిడ్యువల్‌గా ఎవరికీ స్థలాన్ని కేటాయించరు. సమాధికోసం ఒకరోజు వచ్చే సంఖ్య ఐదుగురు ఉంటే వారందర్నీ ఒకే సమాధిలో అంతస్తుల మాదిరిగా ఒకరిపై ఒకర్ని ఉంచి సమాధి చేస్తారు. ఆ సమాధి దగ్గర అందున్నవారి పేరు తదితర వివరాలున్న శిలాఫలకాన్ని సెమెట్రీబోర్డు వారే తమ ఖర్చుతోనే ఏర్పాటు చేస్తారు. వాల్తేర్ సెమెట్రీలో మొదట్లో ఎవరికి వారికి ప్రత్యేక సమాధులున్నాయి. ఆ తర్వాత కాలంలో ఒకే కుటుంబానికి చెందిన వారికి అంతస్తుల్లా ఒకే సమాధిని కేటాయించే వారు. ఇకపై మాత్రం ఏ రోజుకారోజు వచ్చే వారందరికి (5గురి సమాధి) ఒకే స్థలంలో చేస్తారు. అందుకనుగుణంగానే సెమెట్రీలో ఉత్తర భాగంలో సిమెంట్‌తో ప్లాస్టింగ్ చేసిన సమాధులను బోర్డువారు నిర్మించారు. ఈ విషయంలోను క్రైస్తవులందరూ ఎప్పటివలే సహకరిస్తారన్న నమ్మకాన్ని బోర్డు కలిగుంది.

ఇప్పటివరకు సమాధికోసం స్థలమున్నవారు, కుటుంబీకుల సమాధికై స్థలాన్ని వాడుకున్న వారికి ఇకపై ప్రత్యేకంగా తమకోసమో స్థలం కావాలంటే లభ్యం కాదు. అయితే వారి పాత సమాధుల్లోనే వారి కుటుంబాలకు చెందినవారిని సమాధి చేసుకునే వెసులుబాటును బోర్డు కల్పించింది. ప్రస్తుతం వారికున్న సమాధినే అంతస్తులుగా నిర్మించుకుంటూ ఒకేచోట కుటుంబీకులందరి కోసం వాడుకోవచ్చని బోర్డువారు తెలుపుతున్నారు. బోర్డువారు నూతనంగా ఐదుగురి సమాధికి సరిపోయేట్లు నిర్మించిన వాటిలో మాత్రం ఒకే కుటుంబానికి అవకాశం లేదు.

విశాఖ క్రైస్తవ సంఘాలు తమ ప్రార్థనా సహకారాలతో బోర్డు చేబడుతున్న కార్యక్రమాలను బలపర్చాలని కోరుతున్నారు. అలాగే, బోర్డుపై ఆధిపత్యం చెలాయించాలని చూస్తున్న దుష్టతరం ఒకటి బయల్దేరిందన్నది విశాఖ క్రైస్తవుల్లో చర్చలకు ఓ కారణమౌతోంది. ఏ దుష్టుని కళ్లూ బోర్డు ద్వారా జరిగే కార్యక్రమాలపై పడకుండేట్లు.. అంతరాయం కలిగించకుండేట్లు క్రైస్తవులందరూ ప్రార్థించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నది ఆ యా సంగతులు వింటున్నవారు చర్చించుకుంటున్నారనీ తెలుస్తోంది.

## విశాఖలోనున్న సమాధిదొడ్డిల వివరాలతో పుస్తకం!

విశాఖ క్రైస్తవ సమాధిదొడ్డుల చరిత్ర గురించి, దాంతోసహా వాటియందున్న సమాధులెవరివో.. వాటి వివరాలేంటో తెలుపుతూ "విశాఖ క్రిష్టియన్ సెమెట్రీస్ సంక్షిప్త చరిత్ర" పేరుతో ఓ పుస్తకాన్నే ముద్రించారు బోర్డువారు. విశాఖ క్రైస్తవులకేగాక తెలుగు రాష్ట్రాల్లోనున్న క్రైస్తవులందరికీ ఈ పుస్తకం అనేకవిధాల ఉపయుక్తంగా ఉంటుదని భావిస్తున్నారెందరో! విశాఖలో సమాధులదొడ్డి తీర్చిదిద్దిన విధానం, అందు ఏర్పాటు చేసిన సౌకర్యాలను, దానికి పట్టిన కాలాన్ని తెలుసుకోవచ్చు. అలాగే, విశాఖలోనున్న పురాతనమైన ఈ సమాధుల దొడ్డిల్లో సమాధిచేయబడిన ప్రముఖుల వివరాలెన్నో పొందుపరచారు సెమెట్రీ బోర్డువారు. ఈ పుస్తకానికి పరిశోధనతో కూడిన రచనాసహకారమందించారు రెవ.జి.ఐజియా (చర్చి హిస్టోరియన్), క్యూయంబి చర్చ్ పాస్టర్ మరియు విశాఖ బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ ప్రెసిడెంట్.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.